శ్రీ భారత యాత్రా స్పెషల్
బదరి, బ్రహ్మకపాలము, కేదార్‌నాథ్ జమ్మూ. కాశ్మీర్, నేపాల్‌తో సహా [సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర]
3-5-86 రాత్రి గుంటూరు నుండి బయలుదేరును.
45 రోజులు
రైలుఛార్జీలు, ఉదయం కాఫీ, ఫలహారములు, గెండుపూటల భోజనముతో సహా మనిషి ఒకరికి పూర్తి బెడ్డుతో రు 2875/- అడ్వాన్సు రు 475/- చెల్లించి మీ సీటు రిజర్వు చేసుకొనవలయును. వివరములకు
N. గురునాథం, రైలుపేట, గుంటూరు-1
Phone No. 24430.

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

ANDHRA PATRIKA Regd. H/VJ No. 49 విజయవాడ — గురువారం — 20-2-86 — సంపుటం : 72 — సంచిక : 317 — పుటలు : 8 — వెల : 70 పైసలు —

ESTD. 1921
P.S. బ్రాండ్
వారవాచ్‌ల్స్
100% గ్యారంటీ వాటర్‌ప్రూఫ్
లారీలకు, బస్సులకు, పడవలకు, ఫ్యాక్టరీలకు మీకు కావలసిన సైజులలో లభించును
పెనుమోతుల సూర్యనారాయణరావుఅండ్‌సన్స్
ఫోన్ నెం 135 సామర్లకోట తూ.గో.జిల్లా
దుర్గివేరు చాపలు, బొంబు బిర్క్స్, కాన్వాస్ మడతమంచం గుడ్డలు, లాటీం పగ్గములు లభించును.

బడ్జెట్ సమావేశం వాకౌట్‌తో ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 19: గందరగోళం, నాలుగు ప్రతిపక్షాల వాకౌట్‌తో రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు నేటి ఉదయం ప్రారంభమయ్యాయి.

గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ మణిశంకర్ జోషి మొదటిసారిగా శాసనసభని ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించేటప్పుడు ఆలేదు. లేదూ అంటూ కాంగ్రెస్(ఐ), బి.జె.పి, మజ్లిస్, జనతాసభ్యులు కేకలు వేస్తూ సభనుంచి వాకౌట్ చేశారు.

కాంగ్రెస్ సభ్యులు డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి, శ్రీ పి. జనార్దన్‌రెడ్డి, మజ్లిస్ సభ్యుడు శ్రీ అహమదుల్లాఖాన్ ప్రభృతులు గవర్నర్ ప్రసంగం పాఠం పుస్తకాలను సభలో చించివేశారు.

రాష్ట్ర శాసనమండలి రద్దు తర్వాత గవర్నర్ శాసనసభ నుద్దేశించి ప్రసంగించడం ఇదే ప్రథమం. గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్‌జోషి తమ ప్రసంగంలో పబ్లిక్ సర్వీస్‌లను అత్యంత సమర్థవంతం గావించి ప్రజావసరాలను తీర్చే ప్రబల సాధనంగా రూపొందించడంలో పాటు వివిధ స్థాయిలలో ప్రజలకు, ప్రభుత్వ కార్యనిర్వాహకులకు మధ్య సంబంధాలను, సదవగాహనను పెంపొందించడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

రాష్ట్రంలో నేడ్యవునీటి వసతి, ఇంట నగరాలకు మంచినీటిసప్లయికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత యిస్తోందని, శ్రీశైలం కుడిగట్టు కాల్వ, శ్రీరామసాగర్ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం 60శాతం మేరకు అందజేయడానికి ప్రపంచ బ్యాంకు అంగీకరించిందని గవర్నర్ తమ ప్రసంగంలో చెప్పారు. ఈ సహాయం 271 మిలియన్ డాలర్ల విలువ ఉంటుందని ఆమె అన్నారు.

అనావృష్టి ప్రాంతాలకు ప్రయోజనం చేకూర్చే తెలుగుగంగ, శ్రీశైలం కుడిగట్టుకాల్వ, శ్రీశైలం ఎడమగట్టు కాల్వ, శ్రీరామసాగర్, జూరాల ప్రాజెక్టులను సత్వరంగా పూర్తిచేయడానికి వాటికి చేసిన గణనీయమైన కేటాయింపులే నిదర్శనాలని శ్రీమతి జోషి పేర్కొన్నారు.

ఆదివిరంగా వరదరాజస్వామి గడి ప్రాజెక్టు, కేలానదల ప్రాజెక్టు, నగ్గవంక ప్రాజెక్టు వంటి మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులు త్వరితంగా పూర్తిచేయడానికి నెదర్లాండ్స్ సహాయం పొందడానికి ప్రతిపాదనలు రూపొందించినట్లు ఆమె తెలిపారు.

చిన్న నీటి వనరులను వినియోగించుకొనే రైతులను ప్రోత్సాహించడానికి విఫలమైన బావుల పరిహార పథకాన్ని ప్రవేశపెట్టినట్లు గవర్నర్ తెలిపారు. పెద్ద తరహా ప్రాజెక్టుల కింద న్యాయమైన నీటి పారుదలకుగాను సముచిత జలయాజమాన్య విధానాలను అమలు చేయడానికి ప్రభుత్వం అత్యుత్సాహం చెందుతున్నదని గవర్నర్ వివరించారు.

ముడుగు కాల్వల సక్రమ నిర్వహణ, మరమ్మత్తు కోసం "శ్రమశక్తి" "తెలుగుగ్రామీణ క్రాంతి పథం" వంటి వాటిని చేపట్టడానికి విస్తృతంగా ప్రజలు పార్టిసిపేట్ చేయడం జరిగిందని గవర్నర్ అన్నారు.

విద్యుచ్ఛక్తి

రాష్ట్రంలో విద్యుదుత్పాదన 1985 మార్చినాటికి 3156 మెగావాట్లు వుండగా, డిసెంబర్‌కు 3256 మెగావాట్లకు పెరిగిందని గవర్నర్ చెప్పారు. ఈ మార్చినాటికి శ్రీశైలంలో మరో110మెగావాట్ల అయిదవ యూనిట్ మెగావాట్లలో రాష్ట్రంలో స్థాపిత ఉత్పత్తి ప్రారంభిస్తుందని అన్నారు. దన శక్తి 3568 మెగావాట్లకు పెరగ కేంద్ర రంగం ప్రాజెక్టులనుంది 202 గందని గవర్నర్ చెప్పారు. 1986-87 సంవత్సరంలో రాష్ట్రంలో విద్యుదుత్పాదన శక్తి 3829 మెగావాట్లకు పెరుగుతుందని గవర్నర్ తెలిపారు.

గవర్నర్ తొలుత వరిపాలనా సంబంధమయిన మార్పులు 1104 రెవిన్యూ మండలాల ఏర్పాటు, అక్కడ కల్పించనున్న పాలనా సంబంధమైన వసతులు గురించి ప్రస్తావించారు. 19జిల్లాలలో తీవ్ర అనావృష్టి పరిస్థితిని ఎదుర్కొనడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను శ్రీమతి జోషి వివరించారు.

దారిద్ర్య నిర్మూలన

ప్రభుత్వం ప్రాధాన్యత రంగాలకు ఎక్కువ నిధులు కేటాయించడంతో పాటు పేదలకురెండురూపాయలకి కిలోబియ్యం, పప్పుడి రేట్లతో చీరలు, ధోవతుల పంపిణీ, గ్రామీణ శాశ్వత గృహనిర్మాణ పథకం, వ్యవసాయ కూలీలు, వితంతువులు మొదలయినవారికి పింఛను వంటి ఆదాయాన్ని పెంచే పథకాల ద్వారా దారిద్ర్య నిర్మూలనకు కృషి చేస్తున్నట్లు గవర్నర్ చెప్పారు.

షెడ్యూల్డ్ కులాల జలవిద్యుత్ కోసం 86-87 సంవత్సరాలలో మరో 100 రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు గవర్నర్ తెలిపారు. అస్పృశ్యతా దురాచార నేరాలు విచారించడానికి అదనంగా మరొక అయిదు సంచార న్యాయస్థానాలు నెలకొల్పడం జరుగుతుందన్నారు.

భూమిలేని వ్యవసాయ కూలీలకు పెన్షన్, స్వంతరిజి ఏర్పాటు పథకం, వితంతువులకు పెన్షన్ విముక్తి కార్యక్రమాలకు కేటాయింపులు అధికంచేసి ఆ కార్యక్రమాలు పటిష్టం చేయడం జరుగుతుందని గవర్నర్ వివరించారు. వికలాంగులకు మరో 10 హాస్టళ్ళు ప్రారంభించబడుతాయని ఆమె చెప్పారు.

86-87 సంవత్సరంలో 700 గిరిజన గ్రామాలకు విద్యుత్‌సరఫరా చేయాలని సంకల్పించినట్లు గవర్నర్ తెలిపారు. ఏజెన్సీప్రాంతాలలో మరొక 4 వేల ఎకరాలలో పట్టుపరిశ్రమ అభివృద్ధి చేస్తారు. గిరిజనులజీవనస్థితులు మెరుగుపరచడానికి కాఫీతోటలు అభివృద్ధిపరచడానికి గిరిజన సహకార కాఫీ సంస్థ ఏర్పాటుచేయనున్నట్లు గవర్నర్ వివరించారు.

వెనుకబడిన తరగతులవారి పరిస్థితుల మెరుగుదలకు 86-87 సంవత్సరంలో 68200 మందికి ప్రయోజనం చేకూర్చే కార్యక్రమం చేపట్టాలని ప్రతిపాదించినట్లు గవర్నర్ చెప్పారు.

ఇందుకు రు. 550 లక్షలు ఖర్చు అవుతుంది. ప్రతి మండల కేంద్రంలోను బి. సి. హాస్టళ్లు ఏర్పాటుకు సంకల్పించారు. 7వ ప్రణాళిక కాలంలో బలహీన వర్గాలకు 7 లక్షల యిండ్లు నిర్మించాలని ప్రతిపాదించినట్లు గవర్నర్ పేర్కొన్నారు.

శ్రీ సంక్షేమ సాధనకు ఈ ప్రభుత్వం కంకణంకట్టుకుంటున్నదని, వ్యవసాయ కార్మిక కుటుంబాలలో గర్భిణీ స్త్రీలకు ప్రసూతి ముందు రెండునెలలు, తదుపరి నెల సహాయం సమకూర్చే పథకం ప్రవేశపెట్టిందని 85వేల మంది ప్రయోజనం పొందినట్లు అంచనా వేసినట్లు గవర్నర్ చెప్పారు.

పరిశ్రమలు

ఏడవ ప్రణాళికలో రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి కొత్తరూపం యివ్వడం జరుగుతుందని. గవర్నర్ తెలిపారు. వెనుకబడిన పారిశ్రామికాభివృద్ధికి హేతుబద్ధమైన వాస్తవికమైన ప్రోత్సాహకాలు అందచేయడం జరుగుతుందని గవర్నర్ చెప్పారు.

విజయవాడ- తిరుపతి -వరంగల్లలో

(మిగతా 6 వ పేజీలో)

కృష్ణారావు కమిషన్ బహిష్కరణ: బాగారెడ్డి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 19: నగర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ధారీ ఎత్తున రిగ్గింగ్ జరిగిందని వచ్చిన ఆరోపణలపై న్యాయవిచారణ జరిపేందుకు నియమించిన కృష్ణారావు కమీషన్‌ను ధాయ్‌కాట్ చేయనున్నట్లు కాంగ్రెస్‌పార్టీ ప్రకటించింది.

శాసనసభనుంచి వాకౌట్ చేసిన అనంతరం ప్రతిపక్షనాయకుడు శ్రీ ఎం. భాగారెడ్డి విలేఖరులకు ఈ విషయంచెప్పారు.

నగరమున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను న్యాయమైనరీతిలో నిర్వహించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యంచెందిన శ్రీ భాగారెడ్డితోపాటు బి. జె. పి నాయకుడు. సి. పి. ఐ, మజ్లిస్, జనతాపార్టీల నాయకులు అన్నారు. ఎన్నికల సందర్భంగా జరిగిన రిగ్గింగ్, తదితర సంఘటనలను గవర్నర్ ప్రసంగంలో పేర్కొనకపోవడాన్ని వారు తీవ్రంగా విమర్శించారు.

వాకౌట్ చేయడానికిగల కారణాలను వివరిస్తూ "జిందా తిలిస్మాత్" సర్వరోగ నివారిణి అనే విధంగా ఏ సంఘటనలు వచ్చినా ప్రభుత్వం శ్రీ కృష్ణారావునే న్యాయ విచారణకు నియమిస్తుందని ఆంధ్ర ప్రదేశ్‌లో యోగ్యతవున్నవ్యక్తి మరొకరుదొరకడంలేదా అని శ్రీ భాగారెడ్డి ప్రశ్నించారు. మహేష్ యోగికి భూమి కేటాయించిన వ్యవహారంపైన, దకపన్ అనుపత్రిభూమిపైన, అలంఖాన్ పల్లి కాల్పులపైన శ్రీ నాదెండ్ల భాస్కరరావు హయాంలో జరిగిన మత ఘర్షణలపైన, విజయవాడలాకప్‌లో వ్యక్తి మరణించడం వంటి పలు సంఘటనలపై ప్రభుత్వం శ్రీ కృష్ణారావును ఇదివరకు నియమించిందని ఆయన తెలిపారు.

ప్రస్తుతం శ్రీ కృష్ణారావు ఇబ్బందికరంగా తయారయే అవకాశంవున్నందువల్ల ప్రభుత్వం చేసిన తాజా ప్రతిపాదనకు ఆయన ఒప్పు కోరనే తాము అభిస్తున్నామని చెప్పారు.

కమిషన్‌ను నియమించే ముందు ప్రభుత్వం ప్రతిపక్షాలను సంప్రతించి వుండాల్సి వుందని ఆయన అన్నారు. ఎన్నికల సందర్భంగా ఎన్నో అత్యాచారాలు జరిగాయని. ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసినట్లు నిస్సందేహంగా ఋజువయిందని అయినప్పటికీ గవర్నర్ ప్రసంగంలో ఏమీ చెప్పలేదని విమర్శించారు. కడపు పరిస్థితి, ప్రత్యేకించి మంచినీటి సరఫరాఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం విఫలమయిందని అన్నారు. సిపిఐల్క్, ఎ. పి. ఎలక్ట్రికల్స్, కృష్ణాఇంజన్స్, మహాలక్ష్మీ గ్లాస్ ఫ్యాక్టరీలు లాకౌట్ ప్రకటించడంవల్ల అలవెన్స్‌పొందకుండా ఇబ్బందిపడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడంలేదనితెలిపారు. గవర్నర్ ప్రసంగంలోప్రతిపాదనలలో అస్పత్రిప్రారంభించినట్లు నామమాత్రంగా పేర్కొన్నారని అయితే డాక్టర్లుకాని, ఫ్యూన్లుకాని, మందులుకాని, భవనాలుకాని సరిగా లేకుండానే అవి పనిచేస్తున్నాయని చెప్పారు. గ్రామవికాసులతో పేచీ కారణంగా ఆదాయం, కులం సర్టిఫికెట్లు లభించక విద్యార్థులు ఎంతో బాధపడుతున్నారనితెలిపారు. విద్యుత్తులో రాష్ట్రం మిగులు అని చెబుతున్నప్పటికీ వోల్టేజి, కండక్టర్లను సరఫరా చేయకపోవడంవండి సమస్యలను సృష్టిస్తున్నారని ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే దాగు చేయించుకొనే దౌర్జన్యము రైతుల నెత్తిమీద రుద్దుతున్నారని ఆయన చెప్పారు.

బి జె పి నాయకుడు శ్రీ సి హెచ్ విద్యాసాగరరావు మాట్లాడుతూ కృష్ణారావు కమీషన్‌కు విచారణ అంశాలను నిర్దేశించేందుకు ప్రతిపక్షాలను ముఖ్యమంత్రి సంప్రదించక పోవటాన్ని విమర్శించారు. విచారణ అంశాలను తెలియజేయకపోవడమేగాక మున్సిపల్ ఎన్నికలను నిర్వహించిన తీరుగురించి గవర్నర్ ప్రసంగంలో పేర్కొనలేదని అన్నారు. ముఖ్యమంత్రి తమంతట తాము విచారణ అంశాలను నిర్వహించడం సబబుకాదని చెప్పారు.

జనతా నాయకుడు శ్రీ నాయని నరసింహారెడ్డి మాట్లాడుతూ- న్యాయవిచారణకు విచారణ అంశాలను నిర్ణయిందంలో ప్రతిపక్షాలను సంప్రదించక పోవడాన్ని విమర్శించారు.

ముఖ్యమంత్రి తన వైఫల్యాలను కప్పి పుచ్చుకోడానికే ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు.

పాతపక్కీ ప్రసంగం

గవర్నర్ ప్రసంగం పాతపక్కీ ప్రసంగమని సి.పి.ఐ. లెజిస్లేచరుపార్టీ నాయకుడు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు విమర్శించారు. కేవలం అభివృద్ధి గురించి మాట్లాడుతూ పట్టణ గ్రామీణ ప్రజల అతిముఖ్యమైన సమస్యలను పట్టించుకోకపోవడం పెట్టుబడిదారీ ప్రభుత్వాలు అనుసరించే కళ అని ఆయన అన్నారు.

భూసంస్కరణల గురించి వ్యవసాయ కార్మికులకు కనీసవేతనాలగురించిపేర్కొనలేదని చెప్పారు. నగరమున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను ప్రజాస్వామ్యపద్ధతిలో

(మిగతా 8 వ కాలంలో)

తమిళ, సైనికసంఘర్షణలు: 69 మంది మృతి

కొలంబో, ఫిబ్రవరి 19: తమిళ తీవ్రవాదులు సైనిక శకటాల శ్రేణిన దాడిచేయగా 31 మంది సివిలియన్లుసహా నల్గురు సైనికులు మృతిచెందారని రక్షణ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు తెలియచేశారు.

డ్రింకొపలీ సమీపంలోని దేహివేలే గ్రామం నుంచి సైన్యం రక్షణతో వెడుతున్న మరొక శకటాలశ్రేణిపై తీవ్రవాదులు కాల్పులు జరిపినప్పుడు మరో 34 మంది పౌరులు లేదా సివిలియన్లు మరణించారు.

శ్రీలంకలో తీవ్రవాదులచే వంతెన ప్రేల్చివేత

మద్రాసు, ఫిబ్రవరి 19: శ్రీలంకలోని బట్టికలోవా జిల్లాలో కోరువమాదు వద్ద ఒకకీలకమైన వంతెనని ఎల్. టి. టి. ఇ. అనగా తమిళ ఈలం విమోచన పైగర్లకి చెందిన తీవ్రవాదులు నిన్న ప్రేల్చివేశారని ఎల్ టి టి ఇ తెలియచేసింది.

దాని పరితంగా బట్టికలోవా వెళ్ళే సైనికులు ఇతరప్రాంతాలతో సంబంధం లేకుండా ఏరాకిగా అయిపోయారనీ, ఆ ప్రాంతంలో, సైనిక కార్యకలాపాలు కుంటుపడ్డాయనీ, ఎల్ టి టి ఇ ఇద్దుట ఒక పత్రికా ప్రకటనలో తెలియచేసింది.

ఆదివారంనాడు "పాయంట్ పెడ్రో" లోని, పడుంతకాని వద్ద హెలికాప్టర్‌ల నుంచి భద్రతాదళాలు కాల్పులు జరుపగా ఒక తమిళ యువకుడు మృతిచెందటం 7 గురు ఇతరులు గాయపడటం జరిగిందని ఈలం ప్రజా సమాచార కేంద్రం ఒక పత్రికా ప్రకటనలో తెలియచేసింది.

వరాంతన్‌లో సైనిక చర్యలో ఒక తమిళుడు గాయపడ్డాడనీ, అనేక దుకాణాలు తగులబెట్టబడినవనీ. తోటలు విస్తారంగావున్న పాలవకోలేలో పలువురు తమిళులను అరెస్టుచేయటం జరిగినదనీ, ఆ ప్రకటన వివరించింది.

ప్రధానికి ప్రముఖుల విజ్ఞప్తి

మద్రాసు, ఫిబ్రవరి 19: శ్రీలంకలో జాతిసమస్య విషయంపై పరిష్కారం కనుగొనేందుకు శ్రీలంక ప్రభుత్వం తమిళ వర్గాలు చర్చలు జరిపేందుకు సత్వరమే సమర్థవంతమైన చర్యలు తీసుకోవలసిందిగా నగరంలోని ప్రముఖవ్యక్తులు కొంతమంది నేడు ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీకి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి శ్రీ వి. సుబ్రమణ్యం, మాజీ సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి. ఎస్ కైలాసం మద్రాసు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంపాదకుడు శ్రీ రాజ్‌మోహనగాంధీ ఆ ప్రకటనపై సంతకాలు చేసిన వారిలో వున్నారు.

శ్రీలంక పౌరులుగా ఆత్మగౌరవంతోను భద్రత లోను తమిళులు జీవించేలా చేసేందుకు ఒక ఆమోదయోగ్యమైన పరిష్కారం కుదుర్చుకునేటందుకు ఇంకా సమయం వున్నదని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సైనిక చర్య తీసుకోవాలనే అభ్యర్థనతో శ్రీలంక అధ్యక్షుడు శ్రీ జె. ఆర్ జయవర్ధనే తీసుకుంటున్న చర్యలు, ప్రత్యేక రాష్ట్రం కోసం చివరవరకు పోరాడాలనే తమిళ తీవ్రవాదుల పట్టుదలలవల్ల పరితం శ్రీలంక ఆర్థిక వ్యవస్థ నాశనం కావటమే కాకుండా, విషాదాంత మవుతుందని వారు ఆ ప్రకటనలో తెలియజేశారు.

అస్సాం మాజీ మంత్రిపై కాల్పులు

గౌహతి, ఫిబ్రవరి 19: నేడు ఎగువ అస్సాంలోని నిద్యాగర్ పట్టణంలో గుర్తు తెలియని వ్యక్తి ఒకరు అస్సాం మాజీ మంత్రి శ్రీ లంకేశ్వర్ దిహింజియాపై కాల్పులు జరిపారు. ఆయనకు పొత్తికడుపులో తుపాకి గుండు తగిలింది. దిబ్రుఘర్ అనుపత్రికి ఆయనను తీసుకు వెళ్ళారు.

దుండగుకోసం పోలీసులు అన్వేషిస్తున్నారు.ని

ఇటీవల జరిగిన ఎన్నికల్లో శ్రీ దిహింజియా కాంగ్రెస్ (ఐ)అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు.

ప్రధాని ఆహ్వానానికి ప్రతిపక్షాల తిరస్కృతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ నేటి సాయంత్రం ఏర్పాటుచేసిన ప్రతిపక్ష నాయకుల సమావేశానికి హాజరు కారాదని వామపక్షాలు సహా అన్ని ప్రధాన ప్రతిపక్షాలు నిర్ణయించాయి.

ఎజెండా ఎజెండా లేకుండా ప్రధాని ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారని ప్రతిపక్ష నాయకులు పేర్కొన్నారు.

పార్లమెంటు సమావేశాల ముందు ప్రతిపక్ష నాయకులను ప్రధాని కలవడం అన్నది ఒక తప్పనిసరి కర్మగా తయారయిందని వారు వ్యాఖ్యానించారు.

లోక్‌సభలో 13 ప్రతిపక్ష పార్టీ వర్గాల నాయకులు నేటి ఉదయం సమావేశమై ప్రధాని ఏర్పాటు చేసిన సమావేశానికి నిర్దిష్టమైన ఎజెండా ఏమీ లేదని అందువల్ల అది కేవలం ఏదో ఏర్పాటు చేయాలికనుక ఏర్పాటు చేసినట్లున్నదని వారు శ్రీ రాజీవ్ గాంధీకి తెలియజేశారు. అన్నాడి. ఎం, కె. మాత్రం హాజరు కాలేదు.

పెట్రోలు-అవసరవస్తువుల ధరల పెంపునకు నిరసనగా వారు ప్రధాని ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరు కావలదలేదు.

ఢిల్లీలో పగటికర్ఫ్యూ ఎత్తివేత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: పరిస్థితి పూర్తిగా మెరుగవటంతో ఇక్కడి వార్డ్ నేటి ప్రాంతాలలో పగటికర్ఫ్యూను పూర్తిగా ఎత్తివేశారు.

అయినప్పటికి రాత్రికర్ఫ్యూ సాయంత్రం 6 గంటలనుంచి మరునాడు ఉదయం 7 గంటలవరకు ముందు జాగ్రత్తచర్యగా అమలులోనే వుంటుందని పోలీసుప్రతినిధి ఒకరు తెలిపారు.

ఈప్రాంతాలలో దౌర్జన్యకాండ చెలరేగటంతో గత శుక్రవారం నాడు కర్ఫ్యూను విధించారు.

పరిస్థితిని సీనియర్ అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తునే వున్నారని, పూర్తి సాధారణపరిస్థితి నెలకొన్న అనంతరం మాత్రమే కర్ఫ్యూను ఎత్తివేస్తారని పోలీసులు తెలిపారు.

కర్ఫ్యూను సడలించిన సమయాలలో కూడా అనేక దుకాణాలు మూసివేసే వుంటున్నాయి.

అయినప్పటికీ ఇతర ప్రాంతాలలో లభనరమైన సడుకులను కొనుక్కునేందుకు ప్రజలు వీధులోకి వస్తున్నారు. కొంతమంది పర్యటకులు చేతుల్లో కెమెరాలతో కనపడ్డారు.

పోలీసు కాల్పులపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ హెచ్. ఎల్, కపూర్ ఉత్తర్వు చేసిన మెజిస్టీరియల్ విచారణ జరుగుతుందని ఢిల్లీ రాష్ట్ర ముస్లిం లీగ్ అధ్యక్షుడు శ్రీ లేసర్ అహ్మద్‌ఖాన్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొంటూ, "జ్యూడిషియల్ దర్యాప్తునకు మేము డిమాండ్ చేస్తున్నాము" అని అన్నారు.

న్యూఢిల్లీలో కంప్యూటర్ రైల్వే రిజర్వేషన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: టిక్కెట్ల రిజర్వేషనులో నేడు నుంచి కంప్యూటర్ల వాడకాన్ని రైల్వేవాడ ప్రవేశపెట్టాడు.

రు. 4.5 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన కంప్యూటరైజ్‌డ్ రిజర్వేషన్ కాంప్లెక్సునకు రవాణా మంత్రి శ్రీ బన్సీలాల్ ప్రారంభోత్సవం చేశారు.

ఇది చెప్పుకోతగిన ప్రగతి అని శ్రీ బన్సీలాల్ అన్నాడు.

కంప్యూటర్ చార్జిని లెక్కకట్టి బెర్త్ కోచ్ నెంబరు సహా టికెట్‌ను కంప్యూటర్ అందజేస్తుంది.

ఏదో కలగా ఉన్నదానికి వాస్తవ రూపం కల్పించినందుకు న్యూఢిల్లీస్టేషను అధికారులను ఉత్తరరైల్వేవారిని శ్రీ బన్సీలాల్ అభినందించారు.

ఒక్క ఢిల్లీలో రోజుకు 45 వేల టిక్కెట్ బెర్తులు బుక్ అవుతూ ఉంటాయి. కొత్త కంప్యూటర్ పద్ధతి ప్రస్తుతం 32 రైల్వే బండ్లకు వర్తిస్తుంది. సంవత్సరం చివరకు 98 రైలుబండ్లకు వర్తిస్తుంది అని శ్రీ బన్సీలాల్ వివరించారు.

అమృతసర్, ఫిబ్రవరి 19: ఇక్కడికి 55 కిలోమీటర్ల దూరంలోని పట్టిలో ఈ మధ్యాహ్నం గుర్తుతెలియని ఇద్దరు ఉగ్రవాదులు ఇద్దరు వ్యక్తులను కాల్చి చంపినట్లు పోలీసులు తెలియజేశారు.

బటాలలో కాల్పులు: నిరవధిక కర్ఫ్యూ

బటాల, ఫిబ్రవరి 19: రెండువర్గాల మధ్య చెలరేగిన కొట్లాటలను పురస్కరించుకొని బటాల పారిశ్రామికపట్టణంలో నేడు నిరవధిక కర్ఫ్యూ విధించాడు. కొట్లాటలు సందర్భంగా పోలీసులు కాల్పులు జరుపగా అడుగురు వ్యక్తులు గాయపడ్డారు.

12 దుకాణాలకు నిప్పుపెట్టిన ఒక అల్లరిమూకను చెదరగొట్టేందుకు పోలీసులు కాల్పులు జరిపారు.

శివసేన నాయకుడు శ్రీచమన్‌లాల్‌ను ఫిబ్రవరి 16న ఉగ్రవాదులు కాల్చిచంపినందుకు నిరసనగా శివసేన కార్యకర్తలు జరుపుతున్న ఊరేగింపును అఖిలభారత శిక్కు విద్యార్థుల సమాఖ్యకు చెందిన కార్యకర్తలు నిరోధించినప్పుడు కొట్లాటలు చెలరేగాయి.

గాయపడినవారిని స్థానిక పౌర ఆస్పత్రిలో చేర్చారు.

అంగోలా తిరుగుబాటుదారులకు అమెరికా మద్దతు

వాషింగ్టన్, ఫిబ్రవరి 19: అంగోలా తిరుగుబాటుదారులకు సైనిక సహాయం సమకూర్చాలని అమెరికా నిర్ణయించింది.

అంగోలా మార్క్సిస్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే తిరుగుబాటుదారులకు నైతికంగానూ వస్తు రూపంలోనూ సహాయం చేయడానికి అమెరికా కొన్ని నిర్ణయాలు తీసుకొంది.

సెలవుపై వెళ్ళిన హైదరాబాదు పోలీసు కమిషనర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 19: నగర పోలీసు కమిషనర్ శ్రీ ఆర్. ప్రభాకరరావు నేటినుంచి సెలవులో వెళ్ళినట్లు తెలిసింది.

సబ్ ఇన్‌స్పెక్టర్ కాల్చివేత

అమృత్‌సర్, ఫిబ్రవరి 19: గురుదాస్‌పూర్ జిల్లాలోని కలనౌర్ సమీపంలో వున్న తౌరా చితన్ గ్రామంలో ఉగ్రవాదులుగా అరోపించబడిన ఇద్దరు పంజాబ్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ ఒకరిని ఈ ఉదయం కాల్చిచంపినట్లు పోలీసులు తెలియజేశారు.

ఒక బస్సుస్టాండ్‌లో వేచి వున్న సబ్ ఇన్‌స్పెక్టర్ దేశ్‌రాజ్‌పై గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు దగ్గరి నుండి కాల్పులు జరుపగా ఆయన అక్కడికక్కడే మృతి చెందాడని పోలీసులు వివరించారు.

భారత్ - పాకిస్తాన్ సరిహద్దులో వున్న దేరాబాబానాక్ పోలీసు స్టేషన్‌లో శ్రీ దౌత్‌రాజ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా వున్నాడు.

రాంచివద్ద దారిదోపిడీ: రు. 50 వేలు అపహరణ

రాంచి, ఫిబ్రవరి 19: ఇక్కడికి సమీపంలోని లాల్ గుట్టా గ్రామంవద్ద గుడ్లూ వెళ్తున్న బస్సును పాయుధులైన బందిపోట్లు అటకాయించి ప్రయాణీకుల వద్ద నుంచి 50 వేల రూపాయలు విలువ చేసే వస్తువులను దోచుకొని పారిపోయినట్లు పోలీసులు తెలిపారు.

ప్రయాణీకులనుదోచుకోబోయేముందు దుండగులు బస్సు డ్రైవరును గాయపరిచారని పోలీసులు పేర్కొన్నారు.

హైకోర్టులో సత్వంత్‌సింగ్ అప్పీలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: శ్రీమతి ఇందిరాగాంధీని హత్యచేసినట్లు ఆరోపణ ధ్రువీకరించబడి మరణశిక్ష విధించబడిన సత్వంత్‌సింగ్ తను నేరంచేసినట్లుదిగువ కోర్టుచేసిన ధ్రువీకరణను విధించినశిక్షను వ్యతిరేకిస్తూ ఢిల్లీహైకోర్టులోనేడు అప్పీలు దాఖలు చేసుకొన్నాడు.

సత్వంత్‌సింగ్ తరఫున అప్పీలును దాఖలుచేసిన అతని న్యాయవాది శ్రీ ఆర్. ఎస్. సోంధీ, చరిత్రాత్మకమైన ఆ తీర్పు రద్దుచేయాలనికూడా అభ్యర్థించారు. సత్వంత్ తండ్రి శ్రీ త్రిలోక్‌సింగ్ అతని కుటుంబపు ఇతర సభ్యులుకూడా, ఈ అప్పీలు దాఖలు చేయబడినప్పటి హైకోర్టుకు హాజరైవున్నారు.

నేరారోపణ సరికాదని తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకొనుటకు కనీసపు అవకాశం కూడా తనకు ఒసగబడలేదనీ, "న్యాయం జరగటానికి ఆధారం అయి వుండగల ప్రతి ఒక్క సూత్రాన్నీ విదారణ (అసగ ట్రయల్) జరిపిన దిగువ కోర్టు గారికి వదిలి వేసేందనీ. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 235 వ. 354 వ సెక్షనులు ఉల్లంఘించబడినవనీ కూడా సత్వంత్‌సింగ్, తన అప్పీలులో పేర్కొన్నాడు.

ట్రయల్ (లేదా విచారణ) న్యాయ చట్ట విరుద్ధం, రాజ్యాంగ వ్యతిరేకం ఎదుకంటే, ప్రాసిక్యూషన్‌వారు వారికి ఇష్టమైన వారిని సాక్ష్యానికి ఎంపికు చేసుకోటానికి ట్రయల్ కోర్టు అనుమతించింది.

శ్రీమతి ఇందిరాగాంధీని హత్య చేసినట్లు చెప్పబడిన బియాంత్ సింగ్ సుకిక్కిరుమనకుండా వుంచేట్లు అంతంచేసి, నన్ను చంపటానికి ప్రయత్నించిన వారిని విచారించడం జరుగలేదు, అని, అతని అప్పీలులో సత్వంత్‌సింగ్ పేర్కొన్నాడు.

సత్వంత్ (23) ప్రస్తుతం ఇందిరాగాంధీ హత్యకేసు విచారణ జరిగిన తిహార్ సెంట్రల్‌జయిలులోవుంచబడ్డాడు.

శ్రీమతి ఇందిరాగాంధీ

తెన్నేరు గ్రామ పంచాయతీ

టెండరు ప్రకటన

రే. కా. నెం. 1/86 తే. 18-2-86

విజయవాడ తాలూకా తెన్నేరు గ్రామ పంచాయతీ ఏరియాలో నున్న ఈ దిగువ నుదహరించిన రోడ్ల పనులు చేయుటకుగాను తే. 26-2-86 న 2 గం॥కు వీలువేసిన టెండర్లు తీసుకోబడును. అదే రోజు సాయంత్రము 3గం॥కు శ్రీ సర్‌పంచిగారిచే టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును.

వ॥నెం.	పని వివరము	ఎస్టిమేటు	కెం॥డి.
		రూ. పై.	
1.	గుల్లపల్లి వెంకటేశ్వరరావు యింటి నుండి రైలుకట్టవద్దు మెటల్‌రోడ్డు	14.000-00	5%
2.	జి.పి.రోడ్డునుండి పిల్లుచానలువద్దు (రబ్బీసు) కోమటిగుంట	6.000-00	5%
3.	స్టేషను రోడ్డునుండి లంకా రామారావు పంపు వద్దు (రబ్బీసు)	3.500-00	5%
4.	కె. వి. వి. రామయ్య యింటి నుండి పిల్లకాల్వ వద్దు (రబ్బీసు)	6.500-00	5%
5.	డి. బుల్లియ్య దొడ్డినుండి గురవయ్య యింటి వద్దు (రబ్బీసు)	4.800-00	5%
6.	గోపాలము మిల్లునుంచి జి. పి. రోడ్డు వద్దు (రబ్బీసు)	5.200-00	5%

సూచిక :- పంచాయతీ నిధులను బట్టి చేసిన పనులకు పేమెంటు చేయబడును.

(సం) దేవినేని రామారావు,
సర్పంచి.

భూ సేకరణ ప్రకటన

1923వ సంవత్సరపు 38వ నెంబరు చట్టము ద్వారా మరియు 1976వ సంవత్సరపు (22వ నెంబరు) ఆంధ్రప్రదేశ్ సవరణ చట్టము ద్వారా సవరణ చేయబడిన 1894వ సంవత్సరపు (నెం. 1) భూసేకరణ చట్టము సెక్షను 6 క్రింద జారీచేయబడిన ప్రకటన.

ఆర్. సి. నెం. జి. 13/1269/85. తేది : 10-2-86

భూసేకరణ చట్టము 6వ సెక్షను ననుసరించి ఈ క్రింది షెడ్యూలులో చూపబడిన ఎ. 2-50 సెంట్లు విస్తీర్ణముగాని అంతకు కొంచము ఎక్కువగాని తక్కువగాని భూమి ప్రజోపయోగార్థము అనగా కొండవల్లి గ్రామము నందలి పేదవారికి యిండ్ల స్థలముల కొరకై సెక్షను 17 (2) క్రింద అవసరమైయున్నదని కృష్ణాజిల్లా కలెక్టరుగారు ధృవీకరిస్తూ సెక్షను 3, 7 ల క్రింద విజయవాడ సబ్ కలెక్టరు వారిని కలెక్టరుగారి అధికారములను నిర్వహించుటకు నియమించుచూ సదరు భూమిని సేకరించుటకు ఆదేశించి యున్నారు. భూసేకరణ చట్టములోని 9 (1) సెక్షను నోటీసులో చూపబడిన భూములను సెక్షను 17 (2) క్రింద సదరు నోటీసు ప్రకటించిన 15 రోజులు తరువాత స్వాధీనము చేసుకొనవచ్చునని కూడా కృష్ణాజిల్లా కలెక్టరుగారు ఆదేశించియున్నారు. సదరు భూమి యొక్క ప్లాను విజయవాడ సబ్ కలెక్టరు వారి కార్యాలయములో వుంచబడినది. కార్యాలయపు పనివేళలలో వానిని పరిశీలించుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : కృష్ణా మండలము : ఇబ్రహీంపట్నం గ్రామము : కొండపల్లి

భూమి యొక్క సర్వే నంబరు	పట్టాదారు / అనుభవదారు	మనుమడు విస్తీర్ణము ఎ.నెం.	భూమిపై గల కట్టడములు వివరములు
287/2 భా	పట్టాదారు : శ్రీ కపిలవాయి వెంకటేశ్వరరావు అనుభవదారులు : శ్రీమతి కపిలవాయి సుబ్బమ్మ, శ్రీమతి బండ్ల రాఘవమ్మ, శ్రీమతి బండ్ల శేషారత్నం, శ్రీ యర్రమాను గోపాలరావు, శ్రీ యర్రమాను శేషగిరిరావు	2-50	
	మొత్తము :	2-50	

[సం.] ఆర్. పి. అగ్రవాల్,
కలెక్టరు, కృష్ణాజిల్లా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రకటన

జిల్లా కలక్టరు వారి కార్యావర్తనములు.

రి. క. నెం. 1310/86 తేది : 12-2-86

నమూనా 2-ఎ

1923వ సం. 38వ చట్టం వలన సవరింపబడిన 1894 సం.పు. భూ లదిగ్రహణ చట్టం సెక్షను 4 ననుసరించి

విశాఖపట్నం జిల్లా మాడుగుల మండలం వీరనారాయణపురం గ్రామములోనున్న ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు ప్రజా ప్రయోజనమునకై బలహీనవర్గముల వారికి యిండ్ల స్థలముల ఏర్పాటుకై కావలయునని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున 1923వ సం. 38వ చట్టము వలన సవరించబడిన 1894వ సం.పు భూ అధిగ్రహణ చట్టము సెక్షను 4 (1) నిబంధనల ననుసరించి యిందుకు సంబంధించిన యావన్మందికి యిందుమూలముగా నోటీసు జారీచేయబడినది.

మాడుగుల మండల రెవిన్యూ అధికారివారికి, వారి నిబ్బందికి, పని వారలకు ఈ భూముల అధిగ్రహణమునకై సెక్షను 4 (2) క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారిచే అధికారమివ్వబడినది.

భూ అధిగ్రహణ చట్టము సెక్షను 3 (సి) క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు మండల రెవిన్యూ అధికారివారిని సదరు చట్టము సెక్షను 5-ఎ క్రింద కలక్టరు నిధులను నిర్వర్తించుటకు నియమించిరి.

షెడ్యూలు

జిల్లా : విశాఖపట్నం మండలం : మాడుగుల
గ్రామము : వీరనారాయణము

సర్వేనెం. మరియు సబ్ డివిజను నెం.	భూమి యొక్క వర్గీకరణం	అనుభవదారుపేరు	విస్తీర్ణం ఎ. నెం	భూమిపై గల కట్టడములు వివరములు
54-1	పర్కాడునంజ	దాసరి వెంకునాయుడు	7-30	లేవు

[సం] టి. వి. రావు,
జిల్లా కలెక్టరు, విశాఖపట్నం.

భజన్, బర్నాలాలతో చవాన్ చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 : రాజీవ్-లోంగోవాల్ ఒప్పందంలోని అంశాల క్రింద చండీఘర్‌ని పంజాబ్‌కి బదిలీ చేసే విషయం ఎట్టి పరిష్కారానికి సూత్రము రూపొందించలేదు కనుక సరిహద్దు వివాదాన్ని పరిష్కరించటానికి కేంద్రం చేసే కృషి నిన్న ఏ మాత్రం ముందుకు సాగలేదు.

కేంద్ర హోంమంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ పంజాబ్, హర్యానాల ముఖ్యమంత్రులతో 75 నిమిషాలు జరిపిన సమావేశంలో చండీఘర్‌ని పంజాబ్‌కి బదలాయించే సందర్భంగా హర్యానాకి బదలాయించే హిందీ ప్రాంతాల నిష్పత్తుంపై చాలా వ్యత్యాసాలను ప్రతిపాదనలు చర్చించారు.

ఆంతరంగిక భద్రతాశాఖ సహాయ మంత్రి శ్రీ అర్జున్‌సింగ్ కూడా సమావేశానికి హాజరైనారు.

వివిధ సాధ్యాసాధ్యాలను పరిశీలించటానికి (శ్రీ సుర్జిత్‌సింగ్ బర్నాలా, శ్రీ భజన్‌లాల్‌లు ఈ వారంలో తిరిగి చండీఘర్‌లో సమావేశమవ్వాలని నిర్ణయించబడింది.

శ్రీ చవాన్‌తో త్రైపాక్షిక సమావేశం తిరిగి వచ్చేవారంలో ప్రారంభం కాగలదు.

హర్యానా, పంజాబ్ సరిహద్దు వివాద పరిష్కారం పట్ల తనకు ఆశాజనకంగానే ఉందని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ బర్నాలా అన్నారు.

చండీఘర్ బదులు హర్యానాకిచ్చే హిందీ మాట్లాడే ప్రాంతాల నిష్పత్తియంలో ఏదో మార్పు కనుగొనాలని శ్రీ బర్నాలా తరువాత పత్రికలవారితో అన్నారు.

వివాదాస్పదమైన కాండు ప్రాంతంపై తమకుగల హక్కులను పునరుద్ఘాటించటం తప్ప పంజాబ్, హర్యానాలు రెండూ ఎలాంటి ఖచ్చితమైన ప్రతిపాదన చేయలేదని అయన అన్నారు

సమావేశం సుహృద్భావంగా జరిగింది పరిష్కారం దరదగలదని ఆశిస్తున్నాను అని ఆయన అన్నారు.

సర్లెజ్ - యమునల అనుసంధాన కాలువ నిర్మాణమని కొనసాగుతోంది. శ్రీ భజన్‌లాల్ ఏ సమయంలోనైనా అక్కడికి వెళ్ళిచూచే స్వేచ్ఛకలదు అని ఆయన అన్నారు. ఏ కారణంచేతనైనా అక్కడికి వెళ్ళటానికి సందేహిస్తే శ్రీ భజన్‌లాల్ వెంటతాను వెళ్ళగలనని శ్రీ బర్నాలా చెప్పారు.

స్వర్ణదేవాలయంలోని పరిస్థితిని చక్కదిద్దటంలో ఎస్.జి.పి.సి అధ్యక్షులు శ్రీ జి. ఎస్. తోహ్రా తనకు మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలులేవని శ్రీ బర్నాలా తెలిపారు.

ఎస్.జి.పి.సి. అధ్యక్ష పదవికి శ్రీ తోహ్రా రాజీనామా విషయంలో దానిపై కార్యవర్గం నిర్ణయం తీసుకోగలదని శ్రీ బర్నాలా అన్నారు.

బెస్తవారిపేట సమితిలో మల్బరి

కంభం, ఫిబ్రవరి 19 : బెస్తవారిపేట సమితిలో చాలా కొద్ది కాలంలోనే అనేక గ్రామాలలో మల్బరితోటల పెంపకం చాలా అభివృద్ధి చెందింది. సంవత్సరం క్రిందట ఇక్కడి భూములన్నీ దీనుదారిపోయాయి. నీరు సదుపాయం ఉన్నా ఏ పంటలు వేయడానికికూడా రైతులకు దిక్కు తోచలేదు. 7నెలల క్రిందట ఇక్కడికివచ్చిన పట్టు పరిశ్రమ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. సయ్య సూచనలమేరకు, ఆయన కృషివలనతంగా ఇక్కడ మల్బరితోటల పెంపకంను అభివృద్ధి పరచుకొన్నామని, దాగాలాదాలు సంపాదించు కొంటున్నామని రైతులు చెప్పారు.

దీని విషయంనుగూర్చి శ్రీ సయ్యని సంప్రదించగా, తాము రైతులకు ఎకరానికి 300 "ఎగ్‌లైర్వ్" (పట్టపురుగు గ్రుడ్లు) ఇస్తున్నామని, అవి మల్బరి ఆకులను తిని పురుగులుగా తయారు కాగలవని ఈ ప్రాంతంలో మల్బరితోటలు పెంచడానికి. పట్టపురుగులు బ్రతకడానికికూడా సరి అయిన వాతావరణం కలదని, పట్టుదారము కూడా దాగున్నాయే వస్తున్నదని తెగిపోదు. ఎకరానికి పట్టుదారము సుమారు 100నుండి150 కేజీల వరకు ఉత్పత్తి అవుతుందని ఇదే విధంగా సంవత్సరాంతమునకు 5 పంటలను తీసికొనవచ్చునని 10 వేల నుండి 15వేల దాక సంవత్సరానికి ఖర్చులకు పోను ఆదాయం వస్తుందని అయన అన్నారు. పట్టుకాయ కేజీ50రూపాయల నుండి60 రూపాయిల వరకు కొనగోలు చేస్తున్నారని అయన అన్నారు.

ప్రభుత్వంవారు రైతులకు ఇంకా ఆదనంగా బోరుబావులు, చెరువులు త్రవ్వి తే ఈ ప్రాంతంతో మల్బరి తోటలు బాగా అభివృద్ధి చెందగలవని శ్రీ సయ్య చెప్పారు. (క)

నార్వానిపల్లెలో ప్రాథమిక పాఠశాల

కంభం, ఫిబ్రవరి 19 : బెస్తవారిపేట సమితి పరిధిలోగల నార్వానిపల్లె గ్రామంలో నూతనంగా సమితి ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారు. సమితి అధ్యక్షుడు శ్రీ వి. వెంట్రామిరెడ్డి దీనికి ప్రారంభోత్సవంచేశారు. వి.డి.ఓ. శ్రీ వి. కన్నయ్య, విద్యా విస్తరణాధికారి శ్రీ యస్. దస్తగిరి పాల్గొన్నారు.

కొత్తూడు శంకరాపురం, తలేశ్వరం మొదలగు గ్రామాలకు కూడా ఇటువంటి పాఠశాలలనే నిర్మించుటకు నిర్ణయించామని నార్వెపల్లికి శాశ్వత భవనాన్ని త్వరలో చేపట్టగలమని శ్రీ వెంట్రామిరెడ్డి చెప్పారు. (క)

పధకాలు 31 గ్రామాలకు: ఫలితాలు 5 గ్రామాలకు

కంభం, ఫిబ్రవరి 19 : బెస్తవారిపేట సమితి ప్రాంతంలోని 31 మజరా గ్రామాలకు 1985-86కి విద్యుచ్ఛక్తిని ఇచ్చునట్లుగా విద్యుచ్ఛక్తి అధికారులు పథకాలు చేశారు. కాని ఇప్పటికి 5 గ్రామాలకు మాత్రమే అందించారు.

విద్యుత్ అధికారుల అశ్రద్ధవల్ల అంచనా ప్రకారం విద్యుచ్ఛక్తిని అందించలేక పోయారని బెస్తవారిపేట సమితి అధ్యక్షుడు శ్రీ వి. వెంకట్రామిరెడ్డి తెలిపారు. (క)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 : తమిళనాడు శాసన మండలిలోని 4 స్థానాలకు ఉప ఎన్నికలు మార్చి 23 న జరుగుతాయి.

12 కదుర్ల చర్కా కేంద్రం

కాకినాడ, ఫిబ్రవరి 19 : రాష్ట్రంలో మొత్తం 27ఖాదీ గ్రామాభివృద్ధి సంస్థలు నడుస్తున్నాయని ఖాదీ గ్రామాభివృద్ధి కమిషనర్ డా. ఎం. వి. రామారావు ఈ విలేఖరికి ఒక ఇంటర్వ్యూలో చెప్పారు

ఈ 27 సంస్థలు గత దీపావళి మాసాంతానికి 8కోట్ల ఖద్దరును ఉత్పత్తి చేసిందని, ప్రస్తుతఆర్థిక సంవత్సరాంతానికి రు. 9 కోట్ల ఉత్పత్తి చేస్తాయని ఆయన అన్నారు. 7వ ప్రణాళికాంతానికి రు 25 కోట్ల ఉత్పత్తి చేయాలనేది లక్ష్యమని కూడా ఆయన అన్నారు.

శ్రీ రామారావు, ఈ 16న తూర్పు గోదావరి జిల్లా రావులపాలెంలో 12 కదురుల చర్కా కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. ఇది రాష్ట్రంలో రెండవది. దీనివల్ల రోజుకు 45 కండెల నూలు తయారవుతుంది. రోజుకు రు 15-18ల ఆదాయం వస్తుంది. మామూలు 6 కదుళ్ళ చర్కాతో 12కండెల నూలు తీయవచ్చు. రు 8-10రు మాత్రమే ఆదాయంవస్తుంది. ప్రస్తుతం ప్రారంభోత్సవం చేయబడిన 12 కదుళ్ళ చర్కా కేంద్రానికి వ్యయం రు 90వేలు. 60 మందికి స్వయంఉపాధి కల్గిస్తుంది. దుర్బల వర్గాలవారు ఒకే పంచక్రింద పనిచేస్తూ ఈ కేంద్రంవల్ల ప్రయోజనంపొందవచ్చునని అన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో తురంగి సంస్థ క్రింద 12 కదుర్ల చర్కా కేంద్రాలు మూడున్నాయి. ఒకటి రావులపాలెం లో మిగిలిన రెండూ రామచంద్రపురం, తునిలో ఉన్నాయి.

ఈ మూడు రు. 10 లక్షల ఖద్దరును ఉత్పత్తిచేస్తున్నాయి. 1986-87నాటికి రు. 11 లక్షల 25 వేల ఉత్పత్తిచేస్తాయని. 7వ ప్రణాళికాంతానికి అది రెట్టింపు అవుతుందని ఆయన అన్నారు.

తురంగి సంస్థ క్రింద 4500మందికి ఉపాధి లభిస్తోంది. 7వ ప్రణాళికాంతానికి 10 వేలమందికి ఉపాధి లభిస్తుందని అని ఆయన చెప్పారు.

గల్ఫ్ యుద్ధాన్ని ఆపండి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 : ఇరాన్, ఇరాక్‌ల మధ్య సంఘర్షణ వెంటనే నివారించాలని, న్యాయ సమ్మతమైన పరిష్కారాన్ని కనుగొనటంలో దారితోడ్పడగలదని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ఇరాన్ విదేశాంగ సహాయమంత్రి శ్రీ మీర్‌మెహిదిల మధ్య 30 నిమిషాల సమావేశం దరిమిలా ఒక అధికార ప్రతినిధి తెలిపారు.

6 సంవత్సరాల నుండి కొనసాగుతున్న యుద్ధం పట్ల భారత్ తీవ్ర ఆందోళన చెందుతోంది, ఇరాన్, ఇరాక్ రెండూ భారత్‌కి మిత్ర దేశాలు. విదేశాంగ సహాయమంత్రి శ్రీ మీర్‌మెహిదిల మధ్య 30 నిమిషాల సమావేశం దరిమిలా ఒక అధికార ప్రతినిధి తెలిపారు.

పరిపాలనా సంస్కరణల అమలుపై సమీక్ష

కాకినాడ, ఫిబ్రవరి 19 : పరిపాలనా సంస్కరణల అమలుగురించి సమీక్షించుటకు భూమిశిస్తు వ్యవహారాల కమీషనర్ శ్రీ పి.టి. దొరైస్వామి తూర్పుగోదావరి జిల్లాలో పర్యటించిన సందర్భంగా కాకినాడలోని కలెక్టర్ ఆఫీసునూ రెవిన్యూ డివిజనల్ ఆఫీసునూ తనిఖీచేశారు.

సంస్కరణల అమలుగురించి ఆయన సంతృప్తిప్రకటించినట్లుకలక్టర్ (మూర్తితోను జాయింట్‌కలెక్టర్ పి.వరప్రసాదరావుతో జరిపిన ఇష్టాగోష్ఠి సమావేశంలో జరిగే పనితీరు మరింత మెరుగయే వర్ధతులను గురించి, చర్చలు జరిపారు.

రాయభూపాల పట్నంలోని బయోగ్యాస్ కర్మాగారాన్ని సందర్శించారు.

ఇంద్రసేనారెడ్డి కాల్పులు

హైదరాబాద్, ఫిబ్రవరి 19 : ఆంధ్రప్రదేశ్ శాసనసభలో భారతీయ జనతా పార్టీ సభ్యుడు శ్రీ ఇంద్రసేనారెడ్డిపై నిన్న రాత్రి కొందరు దాడి చేయగా ఆయన తుపాకిని గాలిలోకి పేల్చాడని పోలీసు వర్గాలు తెలిపాయి.

కాంగ్రెసు (ఐ)కి చెందినవారని అనుమానించబడుతున్న కొందరు రెడ్డి నివాసంలో ప్రవేశించి, ఇంట్లో సామాను వగలగొట్టి అయనను కొట్టగా, శ్రీ రెడ్డి తన రివాల్వర్‌తో గాలిలోకి పేల్చాడు. హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కి ఈ మధ్య జరిగిన ఎన్నికం పర్యవసానంగా భావిస్తున్నారు.

నేత్ర దానానికి గవర్నర్ నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 19 : ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీమతి కుముద్‌బెన్ జోషి తమ కండ్లను దానం చేయడానికి నిర్ణయించారు.

రాజభవన్‌లో నిర్వహించబడిన భారతీయ రెడ్ క్రాస్ సంస్థ ఆంధ్రప్రదేశ్ శాఖ వార్షిక సర్వసభ్య సమావేశంలో యిక్కడ తత్పరబంధమైన పత్రాలపై సంతకం చేశారు.

గవర్నరు అభ్యర్థనపై నేత్రదానం చేస్తూ సుమారు 100 మంది నుండి నేత్రదాన పత్రాలు సేకరించారు.

సి.పి.ఎమ్.కు తె.దే.మద్దతు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 19 : రాష్ట్ర శాసనసభ నుంచి అతిత్వరలో జరుగనున్న రాజ్యసభ ఎన్నికల్లో పశ్చిమ తిరుగులేని మెజారిటీ వున్న తెలుగుదేశం పార్టీ ఒక స్థానాన్ని సి. పి. ఎం. పార్టీకి ఇవ్వడానికి నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది. ఇదే జరిగే పక్షంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు- తమకు అత్యంత సన్నిహితుడైన సి. పి. ఎం. నాయకుడు శ్రీ మాకినేని బసవపున్నయ్యను రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నుకోవచ్చునని తెలుగుదేశం వర్గాలవారు పేర్కొన్నారు.

ఇటీవల నగరపాలక సంస్థకు జరిగిన ఎన్నికల్లో సి. పి. ఎం. తప్ప మిగిలిన మిత్రపక్షాలన్నీ శత్రుపక్షాలుగా మారిపోయి తెలుగుదేశాన్ని దాహాటంగా దుమ్మెత్తి పోస్తుండటంతో అధికారపార్టీ మరో గత్యంతరంలేక ఈ ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది.

కార్పొరేషన్ ఎన్నికలలో పెద్దయెత్తున జరిగిన రిగ్గింగ్, అధికార దురుపయోగంపై కాంగ్రెస్ (ఐ) మజ్లిస్‌తోపాటు ఒకప్పటి మిత్రపక్షాలైన బి. జె. పి., సి.పి. ఐ., జనతా-ప్రభుత్వంపై తీవ్రంగా ధ్వజమెత్తే అవకాశం వున్నందువల్ల ప్రస్తుతం ఏకైక మిత్రపక్షంగా మిగిలిన సి.పి.ఎం.ను మరింత మంచిచేసుకోడానికి ఈ చర్య తీసుకోవాలని అనుకొంటున్నట్లు భావిస్తున్నారు. ఇప్పుడు రాష్ట్రం నుంచి మొత్తం ఆరుగురు రాజ్యసభ సభ్యులు రిటైరవుతున్నారు. అందులో 5 సీట్లను తెలుగుదేశం సునాయాసంగా గెలుచుకొనే అవకాశముంది. కాంగ్రెస్‌కు మరొక సీటు దక్కుతుంది.

తెలుగుదేశం పార్టీకి దక్కే 5 సీట్లకుగాను పార్టీనుంచి అనేక ప్రముఖుల నుంచి ఒత్తిడి వస్తున్నప్పటికీ చేవరతుగా స్నేహహస్తం అందిస్తున్న సి.పి.ఎం.కు ఒక సీటు కేటాయిస్తే పోయేదేమీలేదని తెలుగుదేశం పార్టీ అధిష్ఠానవర్గం భావిస్తున్నది. పైగా ప్రస్తుతక్లిష్టపరిస్థితిలో ఆ పార్టీనుంచి మరింత మద్దతును పొందగలగడం ప్రతి (మిత్ర) పక్షాలదాడిని తప్పి కొట్టాలనేది తెలుగుదేశం నాయకుల వ్యూహమని చెప్తున్నారు.

సి. పి. ఎం. కు ఒక్క రాజ్యసభ స్థానాన్ని కేటాయించేపక్షంలో దానికి శ్రీ బసవపున్నయ్యే అర్హుడని ముఖ్యమంత్రి భావిస్తున్నట్లు తె. దే. వర్గాలు తెలిపాయి. శ్రీ పువ్వలపల్లి సుందరయ్య మరణం తర్వాత సి. పి. ఎం. కు తెలుగుదేశం పార్టీకి మధ్య అవగాహనను పెంచడానికి శ్రీ బసవపున్నయ్య కృషి చేస్తున్నందువల్ల ఆయనకే రాజ్యసభ సభ్యత్వం కట్టబెట్టడం సమంజసంగా వుంటుందని శ్రీ రామారావు అనుకుంటున్నట్లు తెలుగుదేశం నాయకుడొకరు తెలిపారు.

పి.ఎఫ్.పై వడ్డీ పెంపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: ప్రావిడెంటు ఫండు (పి. ఎఫ్.) పథకంలో చేరిన ఉద్యోగులకు చెల్లించే వడ్డీ రేటును 1986-87 సంవత్సరానికి 10.15 శాతం నుంచి 10.50శాతానికి పెంచారు

ఈ వడ్డీరేటు పెంపుదలను నిన్నిక్కడ సమావేశమైన ట్రస్టీల కేంద్ర బోర్డు ఆమోదించింది.

ఈ సమావేశం కార్మిక మంత్రి శ్రీ పి. ఎ. సంగ్మా అధ్యక్షతన జరిగింది.

1.56లక్షల సంస్థలకుచెందిన 1.30 కోట్ల కార్మికులు ప్రస్తుతం ఈ పథకం క్రింద వున్నారు.

పి. ఎఫ్. బకాయిల పరిష్కారానికి గరిష్ఠ కాలపరిమితిని 6 నెలలుగా నిర్ణయించాలని సమావేశం సిఫార్సు చేసింది.

మినహాయించబడిన సంస్థలను కూడా ట్రస్టీల కేంద్ర బోర్డు నిర్ణయించిన విధంగానే పి. ఎఫ్. వడ్డీ రేటు వుండాలని కాని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రేటుకు తక్కువగా వుండకూడదని సభ్యులకు తెలియజేయబడింది.

పెట్టుబడిపై వచ్చే ప్రతిఫలం తక్కువగా వచ్చినందున లేదా ఇతర కారణాలపైన కేంద్ర ప్రభుత్వ రేట్లకు ట్రస్టు బోర్డులు వడ్డీ చెల్లించలేకపోయినట్లయితే ఆ తరుగుదలను సంస్థ యజమాని భరించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ షరతులను వేటినైనా ఉల్లంఘించినట్లయితే ఈ మినహాయింపును రద్దు చేసేందుకు వీలున్నది.

2వ హాకీ టెస్ట్‌లో భారత్ గెలుపు

కొల్హాపూర్, ఫిబ్రవరి 19 : నిన్న ఇక్కడ జరిగిన రెండవ హాకీ టెస్టులో భారత్ పాకిస్తాన్‌ని 2-1 గోలుల స్కోరుతో వోడించింది.

ప్రధమార్థానికి 1-1 స్కోరుతో సరిసమానంగా ఉన్నాయి. ఇంక ఆట 12 నిమిషాలకు ముగుస్తుందనగా భారత్ లెఫ్ట్ వింగర్ తోబియా సింగ్ ఒక గోల్ చేసి భారత్‌కి విజయం చేకూర్చారు.

దీనితో మొత్తం 7 టెస్టుల వరంవరలో భారత్‌లో ఆడుతున్న 3 టెస్టులలో భారత్, పాకిస్తాన్‌లు 1-1 స్థానికి వచ్చి సమానంగా ఉన్నాయి. పాకిస్తాన్ మొదటి టెస్టును కలకత్తాలో 3-2 స్కోరుతో గెలువగా భారత్ నిన్న నెగ్గింది.

3వ టెస్టు ఫిబ్రవరి 21వ హైదరాబాద్‌లో జరుగుతుంది.

మరుగున పడిన మరుగుదొడ్డి వసూళ్లు!

మండపేట, ఫిబ్రవరి 19 : కపిలేశ్వరపురం సమితిలోని పేకి గ్రామంలో విముక్తి పథకం క్రింద గ్రామ ప్రజలకు మరుగుదొడ్లు నిర్మించే కార్యక్రమం క్రింద ఒక్కొక్క ఇంట్లోనుండి ఐదు రూపాయలు సుమారు వందమంది దగ్గర వందాయితీ వారు వసూలు చేశారని కపిలేశ్వరపురం మండలం తెలుగు దేశం సంయుక్త కార్యదర్శి శ్రీ గన్ని మోహన్ ప్రకాశ్ ఆరోపిస్తున్నారు. ఈ వసూలు విషయమై సమితి అధికారుల దృష్టికి తీసుకురాగా, తాము వసూలు చెయ్యమని చెప్పలేదని వారు తెలిపారని శ్రీ ప్రకాశ్ పేర్కొన్నారు. ఈ విషయమై పూర్తి దర్యాప్తు చేయించగలమని సమితి అధికారులు హామీ ఇచ్చినట్లు కూడ ఆయన పేర్కొన్నారు. (వి)

రత్నకుమారి గాత్రకచేరి

మండపేట, ఫిబ్రవరి 19 : ఇక్కడి టౌనుహాలులో ఇటీవల స్వరరంజని హైదరాబాదు సమర్పణలో కుమారి టి. ఆర్. రత్నకుమారి మధురగాన స్రవంతి కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.

కార్యక్రమానికిముందు సభకి డాక్టరు కె. వి. ఆర్. చౌదరి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ శ్రీ వేగుళ్ళ వీర్రాజు విచ్చేశారు. మేనేజర్ సుబ్రహ్మణ్యం, బోడా సుబ్రహ్మణ్యం, తదితర కళాభిమానులు పాల్గొన్నారు. (వి)

గ్రామాల్లో తీవ్రకులాభిమానం

అత్తిలి, ఫిబ్రవరి 19 : ఇటీవల కాలంలో అత్తిలి పట్టణంలో కాపుకులస్థులకు, బలహీన వర్గాలకు మధ్య ఘర్షణలు జరిగినందుకు అన్నివర్గాల ప్రజల ఐక్యత కోరుతూ ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో బస్టాండు వద్ద బహిరంగ సభ జరిగింది.

సభకు అత్తిలి మండల సి. పి. ఐ. కార్యదర్శి శ్రీ పోతురాజు పుల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. గ్రామాలలో నేడు కులాభిమానం తీవ్రరూపం దాలుస్తోందని, ప్రాంతీయ ఉత్పాతాలను, పెట్టుబడి విధానాన్ని మన ప్రభుత్వాలు ప్రోత్సహించడ వల్ల మరింతగా కుల, మతాలు అభివృద్ధి చెందుతున్నాయని రాష్ట్ర మార్క్సిస్టు పార్టీ నాయకుడు శ్రీ దుద్దరాజు సత్యనారాయణరాజు అన్నారు.

ప్రాంతీయ ఉద్యమాలకు ప్రాధాన్యత, ప్రోత్సాహం ఇచ్చిన కాంగ్రెస్ వారు మన రాష్ట్ర పాలకులయ్యారని ప్రాంతీయ అభిమానం ఉన్నప్పుడు దాని ప్రభావం కులంపై అధికంగా ఉంటుందని కమ్యూనిస్టుపార్టీ జిల్లా కార్యదర్శి శ్రీ డి.వి.ఎస్. వర్మ అంటూ సమస్యల పరిష్కారానికి కుల సంఘాలు ఏర్పాటు మార్గంకాదని అన్నారు.

వల్లపల్లి భూములు పంపిణీ చెయ్యాలని ఎంతో కాలంనుంచి ఉభయ కమ్యూనిస్టు పార్టీలు పోరాడుతుంటే నేడు ఎన్. టి. రామారావు తెలుగు మాగాణిగా తన గొప్పగా చెప్పుకుంటున్నారని కాపీ చింతలపూడి భూముల విషయంలో నాన్చుడుగా వ్యవహరిస్తున్నారని శ్రీ పుల్లేశ్వరరావు తన ప్రసంగంలో అన్నారు.

గ్రామ సమస్యలు పరిష్కరించటానికి కులసంఘాలు ఏ మాత్రం ఉపయోగపడవని, ఏవైనా సమస్యలుంటే ఉభయ వర్గాలు సామరస్యంగా పరిష్కరించుకోవాలేగాని ఘర్షణ పడటం సమంజసం గాదని అత్తిలి పట్టణ మార్క్సిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ గాది వెంకయ్య కోరారు.

శ్రీ మద్దాల వెంకటస్వామి, శ్రీ జాతిగ నరసింహమూర్తి, శ్రీ ఈదరి రామారావు తదితరులు ప్రసంగించారు. తొలుత శ్రీ తాటిపాక సత్యం వందన సమర్పణ చేశారు. (క)

తిరుమల రథ సప్తమికి రు. 10 లక్షల ఆదాయం

తిరుమల, ఫిబ్రవరి 19 : రథసప్తమి సందర్భంగా శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో హుండీద్వారా రు 6.37 500లు, ఆర్జిత సేవలద్వారా రు 1.69 250లు, లడ్డుల అమ్మకంద్వారా రు 2,91,921లు, కళ్యాణకట్టద్వారా రు 2,418లు ఆదాయం వచ్చినట్లు టి.టి.డి, అధికారి విలేఖరులకు తెలియజేశారు. దాదాపు 15 వేలమంది ఉచితంగా భోజనాలు చేశారని అయన తెలిపారు. 26 వేలమంది ప్రయాణం చేశారని ఆర్. టి. సి. డిపో మేనేజరు వివరించారు.

ఇద్దరు టి. టి. డి. ఉద్యోగుల సస్పెన్షన్

సిగరెట్ ప్యాకెట్లతో తప్పించుకోలేకున్న ఇద్దరుదేవస్థానం ఉద్యోగులను పట్టుకొన్నాడ. అలెందరుగావనిచేస్తున్న సత్యనారాయణను, సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న అధారిని వరకామణి అధికారి సస్పెండ్ చేశారు. 17వ తేదీన నెల్లూరు జిల్లా కోవూరు సహకార పంచదార ఫ్యాక్టరీవారు శ్రీ వారికి 99 కిలోల పంచదార బస్తాను కానుకగా సమర్పించారు. (క)

ఉక్కు కర్మాగారం నిర్వాసుల సమస్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 19 : ఉక్కు కర్మాగారం నిర్వాసుల సమస్య రోజురోజుకీ జటిలమై, అందోళనకి దారితీస్తున్నది కనుక, ఈ సమస్యకి ఒక సామరస్య పరిష్కార మార్గం కనుక్కోవడానికి వివిధ రాజకీయ పక్షాల రాష్ట్ర స్థాయి నాయకులు పూనుకోవాలని, రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గ సభ్యుడు శ్రీ వై. విజయకుమార్, విశాఖ జిల్లా కమ్యూనిస్

అత్తిలి విద్యార్థుల సమ్మె

అత్తిలి, ఫిబ్రవరి 19 : ఇక్కడి డిగ్రీ కళాశాల అధ్యాపకుడు శ్రీ భాస్కర రావును అన్యాయంగా సర్వీసు నుంచి తొలగించినందుకు నిరసనగా విద్యార్థినీ విద్యార్థులు 18న సమ్మె చేశారు.

ప్రిన్సిపాల్ చొరవతో అక్షరజ్ఞానం అంతంతమాత్రంగా వున్న పాలకవర్గం అన్యాయంగా మంచి లెక్చరర్‌పై లేని పోని నిందలుమోపి తొలగించినందుకు డిగ్రీకళాశాల విద్యార్థులు అత్తిలి పట్టణంలో నినాదాలుచేస్తూ ఊరేగారు. శ్రీ భాస్కరరావు విద్యార్థులందరికీ అర్థం అయ్యేలా పాఠాలు చెప్పడంతో విద్యార్థులందరి మన్ననలు పొందగలిగాడు. (క)

క్రీడారంగం:
సింగపూర్‌పై భారత్ గెలుపు

బ్యాంకాక్, ఫిబ్రవరి 19 : ఆసియా జోన్ థామస్ కప్ బ్యాడ్మింటన్ పోటీలలో భారత్ సింగపూర్‌ను 5-0 తేడాతో ఓడించింది.

ప్రకాష్ పదుకోనె 15-6, 15-2 తేడాతో విజకోన్‌ను, సయీద్ మోడి 15-7, 15-3 తేడాతో వరకోనెను, విమల్‌కుమార్ 15-1, 15-5 తేడాతో విజేన్‌కార్‌ను ఓడించారు.

పార్థుగంగూలి, విక్రమ్‌సింగ్‌లు 15-8, 15-3 తేడాతో విజకోనే, వరకోనేంపై విజయం సాధించారు.

సంజయకన్న, సనత్‌మిశ్రాలు 15-4 15-2 తేడాతో ఉదుకుల, నెండినాయకెలను ఓడించారు.

శ్రీల ఉబేర్‌కప్ పోటీలో భారత్ మలేసియా చేతిలో పరాజయం చవి చూచింది.

వెస్టుఇండీస్ గెలుపు

కింగ్‌స్టన్, జమైకా, ఫిబ్రవరి 19 : వన్‌డే ఇంటర్‌నేషనల్ క్రికెట్‌లో వెస్టు ఇండీస్ జట్టు ఇంగ్లండు జట్టుపైవిజయం సాధించింది.

మొదట ఇంగ్లండు బ్యాటింగ్ ప్రారంభించింది.

ఇంగ్లండు క్యాప్టెన్ డేవిడ్ గవర్ పరుగులు చేయకుండానే పాటర్సన్ బౌలింగ్‌లో ఔటుఅయాడు.

మొదట టీమ్ రాబిన్సన్ ఔటు అయాడు.

10 పరుగులు చేసిన గేటింగ్‌తో మార్షల్ బౌలింగ్‌లో బంతి ముక్కుకితగిలి స్టంపులపై పడింది. మొగంనుంచినెత్తుడు కారింది. ఇతరులసహాయంతో అయనను బయటకు తీసుకువెళ్ళాడు.

46 ఓవరులోను ఇంగ్లండు 145 పరుగులు చేయగలిగింది. గూచ్, లాంబ్, విల్లీ నిలకడగా బ్యాట్‌చేశారు.

అయితే ఈ మొత్తం పరుగులను వెస్టు ఇండీసుజట్టు సునాయాసంగా చేసి విజయం సాధించింది.

నేడు టి.వి.లో

మధ్యాహ్నం :
2-55 జాతీయ బాస్కెట్‌బాల్ ఫైనల్స్ పోటీలు

సాయంత్రం :
6-00 ప్రసారవిశేషాలు
6-15 గ్రామీణాభివృద్ధి కార్యక్రమం
6-35 స్వాతంత్ర్య సమర యోధులతో ఇంటర్వ్యూ
7-00 కదంబం
7-30 సంసద్ సమాచార్
7-40 ప్రపంచపుస్తక ప్రదర్శనపై కార్యక్రమం
8-40 సమాచార్
9-00 ఏక్‌కహాని
9-50 క్రీడారంగం క్విజ్
10-20 టర్నింగ్ పాయింట్ హిందీ సీరియల్
10-45 పరాన్‌రాణి సరోద్‌వాద్యం

భూసేకరణ ప్రకటన

1923 వ సంవత్సరపు 38 వ నెంబరు చట్టము ద్వారా మరియు 1976 వ సంవత్సరపు (22వ నెంబరు) ఆంధ్రప్రదేశ్ సవరణ చట్టము ద్వారా సవరణ చేయబడిన 1894వ సంవత్సరపు (నెం. 1) భూసేకరణ చట్టము సెక్షను 6 క్రింద జారీచేయబడిన ప్రకటన.

ఆర్. సి. నెం. బి 1 తేది

భూసేకరణ చట్టము 6వ సెక్షను ననుసరించి ఈ క్రింది షెడ్యూలులో చూపబడిన ఎ.4-05సెంట్లు విస్తీర్ణముగాని, అంతకు కొంచెము ఎక్కువగాని తక్కువ గాని భూమి ప్రజోపయోగార్థము అనగా మున్నలూరు గ్రామము నందలి పేదవారికి యిండ్ల స్థలముల కొరకై సెక్షను 17 (2) క్రింద అవసరమైయున్నదని కృష్ణాజిల్లా కలెక్టరుగారు ధృవీకరిస్తూ సెక్షను 3, 7ల క్రింద కంచికచర్ల మండల రెవిన్యూ అధికారి వారిని కలెక్టరుగారి అధికారములను నిర్వహించుటకు నియమించుచూ సదరు భూమిని సేకరించుటకు ఆదేశించియున్నారు. భూసేకరణ చట్టములోని 9(1)సెక్షను నోటీసులో చూపబడిన భూములను సెక్షను 17 (2) క్రింద సదరు నోటీసు ప్రకటించి వెంటనే స్వాధీనము చేసుకొనవచ్చునని కూడా కృష్ణాజిల్లా కలెక్టరుగారు ఆదేశించియున్నారు. సదరు భూమియొక్క ప్లాను కంచికచర్ల మండల రెవిన్యూ అధికారి వారి కార్యాలయములో వుంచబడినది. కార్యాలయపు పనివేళలలో వానిని పరిశీలించుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : కృష్ణా మండలము : కంచికచర్ల గ్రామము : మున్నలూరు

భూమి యొక్క నంబరు లేక పుంజ	సర్వేనెంబరు సబ్ డివిజన్ నెంబరు	పట్టాదారు/అనుభవదారు	సుమారు విస్తీర్ణం ఎ.సెం.	సాగు భూమా లేక బంజరు భూమా
చేరి వుంజ	49/2బి2	చిరుమామిళ్ల సీతారామమ్మ తండ్రి వెంకటేశ్వర్లు	0-81	సాగుభూమి
"	49/2బి3	హరి వెంకటేశ్వర్లు తండ్రి రామయ్య	0-84	"
"	49/5బి1	చిరుమామిళ్ల లక్ష్మీనరసమ్మ భర్త పుల్లయ్య	0-40	"
"	49/5బి2	చిరుమామిళ్ల వెంకటప్పయ్య తండ్రి కోటయ్య	0-99	"
"	49/5బి3	సూర దేవరవెంకటేశ్వరరావు తండ్రి బసవయ్య	1-01	"
		మొత్తం :	4-05	

[సం] ఆర్. పి. అగ్రవాల్,
కలెక్టరు, కృష్ణాజిల్లా.

భూసేకరణ ప్రకటన

1923వ సంవత్సరపు 38వ నెంబరు చట్టముద్వారా మరియు 1976వ సంవత్సరపు (22వ నెంబరు) ఆంధ్రప్రదేశ్ సవరణ చట్టము ద్వారా సవరణ చేయబడిన 1894వ సంవత్సరపు (నెం.1) భూసేకరణ చట్టము సెక్షను 6 క్రింద జారీ చేయబడిన ప్రకటన.

ఆర్.సి.నెం.బి 13-254/85. తేది :

భూసేకరణ చట్టము 6వ సెక్షననుసరించి ఈ క్రింది షెడ్యూలులో చూపబడిన ఎ. 9-99 సెంట్లు విస్తీర్ణముగాని అంతకు కొంచెము ఎక్కువగాని తక్కువగాని భూమి ప్రజోపయోగార్థము అనగా మోగులూరు గ్రామము నందలి పేదవారికి యిండ్ల స్థలముల కొరకై సెక్షను 17 (2) క్రింద అవసరమై యున్నదని కృష్ణాజిల్లా కలెక్టరుగారు ధృవీకరిస్తూ సెక్షను 3, 7ల క్రింద కంచికచర్ల మండల రెవిన్యూ అధికారి వారిని కలెక్టరుగారి అధికారములను నిర్వహించుటకు నియమించుచూ సదరు భూమిని సేకరించుటకు ఆదేశించియున్నారు. భూసేకరణ చట్టములోని 9 (1) సెక్షను నోటీసులో చూపబడిన భూములను సెక్షను 17(2) క్రింద సదరు నోటీసు ప్రకటించి వెంటనే స్వాధీనము చేసుకొనవచ్చునని కూడా కృష్ణాజిల్లా కలెక్టరుగారు ఆదేశించియున్నారు. సదరు భూమియొక్క ప్లాను కంచికచర్ల మండల రెవిన్యూ అధికారి వారి కార్యాలయములో వుంచబడినది. కార్యాలయపు పనివేళలలో వానిని పరిశీలించుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా: కృష్ణా మండలము: కంచికచర్ల గ్రామము: మోగులూరు

భూమి యొక్క నంబరు లేక పుంజ	సర్వేనెంబరు సబ్ డివిజన్ నెంబరు	పట్టాదారు/అనుభవదారు	సుమారు విస్తీర్ణము	సాగు భూమా లేక బంజరు భూమా
పుంజ	300/1	బండి గోపయ్య తండ్రి కోటయ్య	4-61	సాగు భూమి
"	300/2	బొడెల వెంకటపతిరావు	0-68	"
"	300/3	బొడెల వీరయ్య తండ్రి లక్ష్మయ్య	0-69	"
"	300/4	బొడెల పిచ్చయ్య తండ్రి వీరయ్య	0-88	"
"	300/5	బొడెల వీరయ్య తండ్రి నరసయ్య	0-91	"
"	300/6	బొడెల వెంకయ్య తండ్రి పిచ్చయ్య	0-91	"
"	300/7	బొడెల పుల్లయ్య, గురవయ్య, రాధాకృష్ణ	1-31	"
		మొత్తం :	9-99	

[సం] ఆర్. పి. అగ్రవాల్,
కలెక్టరు, కృష్ణాజిల్లా.

చిత్రసమీక్ష

ఆక్రందన

"ధనమూల మిదమ్ జగత్" అన్న నానుడి వర్తమాన సమాజంలో నూటికి నూరుపాళ్ళు ఆచరణలోవుంది. పేమాను రాగాలమాట అటుంచి, చివరికి కట్టుకున్న భార్య అని, అర్ధాంగి అని కూడా ఆలోచించకుండా డబ్బుకోసం ఎంతటి హేయమైన, నీచమైన స్థితికైనా "భర్త" అనేవాడు దిగజారి పోతున్నాడనడానికి తార్కాణంగాను, అలాగే సమాజానికి, ముఖ్యంగా నేటి యువతరానికి కనువిప్పు కలిగించే ఉద్దేశంతోను నిర్మించిన చిత్రం నాగలక్ష్మి చరిత సమర్పించు, పద్మశక్తి పిక్చర్స్‌వారి "ఆక్రందన".

ఎందరో ఆడపడుచుల నిండు జీవితాలు కూలిపోయినప్పుడు వారి మాన, ప్రాణాలు పణిబెట్టాడులో నిలబెట్టబడినప్పుడు, వారి ఆక్రందనలు ఆవేశంగాను, క్రోధానలంగాను మారినప్పుడు, అశ్రువులు రుధిరాశ్రువులైనప్పుడు ఎలాంటి వివరిణామాలొస్తాయో పెద్దలకు, ముఖ్యంగా యువతరానికి హెచ్చరిస్తున్నదీ చిత్రం.

హైందవి విద్యాధికురాలు. అయితే పేదింటి ఆడపడుచు. తల్లిదండ్రులను పోషించే భారం, చెల్లెలికి పెళ్ళిచేసే బాధ్యత ఆమెపైనే పడుతుంది. ఈమెతో పరిచయం కలిగిన ధనుంజయరావు బ్యాంకు గుమాస్తా. డబ్బుకు తనతోపాటు తనవారినికూడా అమ్మేయడానికి సిద్ధపడే మనిషి. కాని, ఇతని తత్వం తెలియని హైందవి. ఇతని మాటలకు మోసపోయి పెళ్ళికి అంగీకరిస్తుంది. హైందవికి మంచి జీతం మీద ప్రభుత్వోద్యోగం లభిస్తుంది. ధనుంజయరావు, తనమీద ప్రేమతో గాక, తాను సంపాదిస్తున్న జీతం మీద ప్రేమతో పెళ్ళికి అంగీకరించాడని, ఆ అమాయకురాలు గుర్తించలేకపోయింది. పెళ్ళిరోజున తనకు మంగళప్రదమైన పసుపుతాడు కట్టాడని మురిసిపోయింది హైందవి. ఆమె మెడకు ఉచ్చుతాడువేశాననుకున్నాడు ధనుంజయరావు.

తన మెడలో వున్నది పసుపుతాడు కాదని, ఉచ్చుతాడని హైందవి గుర్తించే విధంగా అనేకసంఘటనలు, పరిణామాలు క్రమంగా దొర్లుతుంటూ వచ్చాయి. ఈ పరిణామాల ఫలితంగా తల్లి, తండ్రి, చెల్లెలు బలవంతంగా ప్రాణాలుతీసుకొనడాన్ని ఈ అభాగ్యురాలైన ఆడపడుచు కళ్ళారా చూచింది. అనేకళ్ళతో మరో అమాయకురాలి మెడలో ఉచ్చువేయడానికి సిద్ధమవుతున్న ధనుంజయరావును చూచింది.

ఇట్లాంటి వయోముఖ వికుంఠిత చరిత్ర అంతమైపోవాలన్న దృఢ నిశ్చయంతో "భర్త" అనబడిన ధనుంజయరావు మెడకు, తన పసుపుతాడునే ఉరితాడుగా బిగించింది హైందవి.

హైందవిగా జయసుధ, ధనుంజయరావుగా చంద్రమోహన్ చక్కగా నటించారు. సూతన్‌ప్రసాద్, గొల్లపూడి, రాజ్యలక్ష్మి, నిర్మల, రావికొండలరావు ప్రభృతులు తమ పాత్రలను చక్కగా పోషించారు. చక్రవర్తి సంగీత బాణీలు బాగున్నాయి. గణేశ్‌పాత్రో సంభాషణలు చిత్రానికి చేవనిచ్చాయి. కథ : భీశెట్టి, తాతినేని ప్రసాద్ దర్శకత్వ ప్రతిభపెల్లడైంది.

సి.కె.ఆర్.ప్రసాద్, సి. ఆర్. ఆర్, ప్రసాద్‌లు కలసి నిర్మించిన ఈ చిత్రానికి ఆంధ్రలో శ్రీ బాలాజి విడుదల.

— సి.ఎస్.బి.

"మనోశక్తి" నిర్మాత అభినందన సభ

విజయవాడ, ఫిబ్రవరి 19 : డబ్బు కోసంకాక ఆదర్శాలకోసం "మనోశక్తి" వంటి మంచి చిత్రాన్ని తీసిన శ్రీ ఎన్. కృష్ణంరాజును ఇక్కడ జరిగిన ఒక అభినందన సభలో పలువురు ప్రశంసించారు.

చిత్రం పంపిణీదారులయిన పద్మిని చిత్రవారు హోటల్ అమరావతిలో మంగళవారం సాయంత్రం ఈ అభినందనసభ ఏర్పాటు చేశారు. శ్రీ ఓంకార్ స్వాగతం పలికారు. పద్మినిచిత్ర అధినేత శ్రీ కె ప్రసాద్ ముఖ్యఅతిథులకు పూలమాలలు సమర్పించారు.

సభాధ్యక్షులు శ్రీ ఠుర్ల పాటి కుటుంబరావు మాట్లాడుతూ ఏడు పారిశ్రామిక సంస్థలకు అధిపతిఅయిన శ్రీ కృష్ణంరాజు కేవలం ఆదర్శంకోసం "మనోశక్తి" చిత్రాన్నితీయడం హర్షించదగిన విషయమన్నారు.

మనోశక్తి చిత్రానికి దర్శకత్వం బాధ్యతను నిర్వర్తించి కథానాయకుని పాత్రను పోషించిన శ్రీ కృష్ణంరాజు మాట్లాడుతూ పారిశ్రామికాభివృద్ధిపై ప్రతివీట ఒకచిత్రాన్ని నిర్మించడం తన ధ్యేయమన్నారు. పక్కపైట్లు నిరుద్యోగ సమస్యలపై ఒక చిత్రాన్ని తీయాలనుకున్నట్లు ఆయన వెల్లడించారు.

దేశ పారిశ్రామికాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కోణార్క్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ పతాకంపై "మనోశక్తి" చిత్రాన్ని తీసిన శ్రీ కృష్ణంరాజు ఆదర్శాన్ని శ్రీ యుతులు కోగంటి గోపాలకృష్ణయ్య, పొట్లూరి వెంకట్రావ్ వి. రామమోహనరావు, విప్ల కోట విజయరామ్, శ్రీనివాస్, వెంకటరమణ ప్రభృతులు కొనియాడారు.



ఉత్తమ తెలుగు చలన చిత్రాలకు రాష్ట్ర ప్రభుత్వ బహుమతులు

1985

ఎంట్రీలకై ఆహ్వానం

1985లో నిర్మించిన ఉత్తమ తెలుగు చలన చిత్రాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బహుమతులకై ఈ దిగువ పేర్కొన్న వర్గాలలో ఎంట్రీలు కోరడమౌతున్నది.

- భారతదేశంలో ఏ ప్రాంతంలోనైనా తెలుగులో నిర్మించిన పూర్తి నిడివి కథా చిత్రాలు
- 'శ్రీమతి సరోజినీ నాయుడు బహుమతి'కై జాతీయ సమైక్యత ఇతివృత్తంగా భారతదేశంలో ఏ ప్రాంతంలోనైనా తెలుగులో నిర్మించిన ఉత్తమ కథాచిత్రం
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగులో నిర్మించిన --
  డాక్యుమెంటరీలు
  విద్యా విషయక చిత్రాలు
  బాలల చిత్రాలు

చిత్ర నిర్మాతలు తమ ఎంట్రీలను 17-3-1986 తేదీలోగా --
డైరెక్టరు,
సమాచార, పౌర సంబంధ శాఖ,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
గగన్ విహార్,
ముఖరంజాహి రోడ్డు,
హైదరాబాదు - 500 001.
-- చిరునామాకు పంపించాలి.

* పై చిరునామా నుండి పొందిన నిర్ణీత దరఖాస్తు పత్రం ద్వారా ఎంట్రీలు పంపాలి.

* దరఖాస్తు పత్రాలు, నియమ నిబంధనలు హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర వాణిజ్య మండలి, మద్రాసులోని దక్షిణ భారత చలనచిత్ర వాణిజ్య మండలి, మద్రాసులోని తెలుగు సినీ నిర్మాతల మండలి నుండి కూడా పొందవచ్చు.
* కథా చిత్రాల/జాతీయ సమైక్యతపై కథాచిత్రాల ఎంట్రీలతో పాటు ఎంట్రీ ఫీజుగా "085. ఇన్ఫర్‌మేషన్ అండ్ పబ్లిసిటీ - ఎం.హెచ్ 35, అదర్ రిసెప్ట్స్ -- ఎస్.హెచ్. (02) మిసిలేనియస్ రిసెప్ట్స్" అనే పద్దు పేరున రూ. 100లకు కట్టిన ట్రెజరీ చలానును కూడా జతపరచాలి. చెక్కులు స్వీకరించబడవు.
* డాక్యుమెంటరీలు, విద్యా విషయక చిత్రాలు, బాలల చిత్రాలకు ఎంట్రీ ఫీజు లేదు.
* ఏ భాషలోనైనా రాష్ట్రస్థాయి, లేదా జాతీయ స్థాయి బహుమతి పొందిన మూల చిత్రాన్ని తెలుగులోకి డబ్బింగు చేసినా, లేదా తిరిగి తెలుగులో నిర్మించినా, లేదా అనుకరించినా అటువంటి చిత్రాలను బహుమతికై పరిగణనలోకి తీసుకోవడం జరుగదు.
* గడువు తర్వాత అందిన ఎంట్రీలు పరిశీలించబడవు.
* 1985 కేలండరు సంవత్సరంలో సెన్సారు అయిన చిత్రాల ఎంట్రీలను మాత్రమే పంపవలసి వుంటుంది.

డైరెక్టరు,
సమాచార, పౌర సంబంధ శాఖ,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
హైదరాబాదు,

-- ఆంధ్రప్రదేశ్ సమాచారం

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938-1972.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
హరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ క్రోధన నామ సం. మాఘమాస శు. ఏకాదశి : గురువారం
1986 వ సం. ఫిబ్రవరి 20: గురువారం. శు. ఏకాదశి : రా. 8-56. అర్ధ్రా: రా. 8-51. వర్జ్యం: లేదు.
1986వ సం. ఫిబ్రవరి 21 : శుక్రవారం. శు. ద్వాదశి : రా. 9.48. పునర్వసు : రా. 10-16. వర్జ్యం : వ. 9.33 మొదలు 11-15 వరకు, తె. 6-31 మొదలు.

శ్రీ క్రోధననామ సం. మాఘమాస శు. ఏకాదశి : 20-2-1986 గురువారం

సంఘర్షణ అనివార్యమా?

అధికారాన్ని చవిచూచినవారు స్వచ్ఛందంగా దానిని వదులుకుంటారని భావించడం వాస్తవికతకు అనుగుణం కాదు. ప్రజల సమ్మతితోకాక, బలవంతంగా అధికారాన్ని కైవసం చేసుకున్న సైనిక నియంతలు తమపాలన ఏదో నెపంతో కొనసాగించడానికే ప్రయత్నిస్తారుగాని అధికారాన్ని ప్రజాప్రతినిధులకు వప్పగించి తాము తప్పుకొనటానికి ఒకపట్టాన అంగీకరించరు. ఎన్నికలు జరుపుతామని వాగ్దానాలు చేస్తూ కాలక్షేపం చేస్తూ ఉంటారు. ఒకవేళ ఎన్నికలు జరిపినా పాకిస్తాన్‌లో జనరల్ జియా మాదిరిగా బూటకపు ఎన్నికలు జరిపి నిజమైన అధికారాన్ని తామే అట్టిపెట్టుకొనటానికి ప్రయత్నిస్తారు కాని, జనరల్ యాహ్యాఖాన్ మాదిరిగా నిజమైన ఎన్నికలు జరిపి తమ గొయ్యిని తామే త్రవ్వుకోరు. బంగ్లాదేశ్ సైనికనియంత జనరల్ ఎర్షాద్ జనరల్ జియా పద్ధతిని అనుసరించదలచారని ఆ దేశం రాజకీయ పరిస్థితిని పరిశీలించిన వారికెవరికైనా అనిపించటంలో ఆశ్చర్యం లేదు.

బంగ్లాదేశ్‌లో సైనికపాలనకు వ్యతిరేకత నానాటికి బలపడుతోంది. అది ఎప్పుడో ఒకప్పుడు అగ్నిపర్వతంలా ప్రేలిపోయినా వింతలేదు. శ్రీమతి హసీనావజెద్ (అవామీలీగ్ అధ్యక్షురాలు) నాయకత్వంలోని 15 పార్టీల కూటమి, శ్రీమతి ఖలీదా జియా (బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ అధ్యక్షురాలు) నాయకత్వంలోని ఏడుపార్టీల కూటమి ఈ నెలాఖరులోగా జనరల్ ఎర్షాద్ రాజీనామా చెయ్యకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థ పునరుద్ధరణకై ప్రత్యక్షచర్యకు పూనుకొనవలసి వస్తుందని హెచ్చరిక చేశాయి, విద్యార్థులు వీధినపడి ప్రదర్శనలు జరుపుతున్నారు. "రాజ్యాంగం, ప్రాథమిక హక్కుల పునరుద్ధరణ దినం" పాటింపు పేరుతో న్యాయవాదులు యావన్మంది ఒకరోజు సమ్మెచేశారు. ప్రజాస్వామ్య "రక్షణ" ఉద్యమాన్ని పటిష్టం చేయడానికి సమైక్య వేదికను రూపొందించుకో వలసిందని ప్రతిపక్ష రాజకీయపార్టీలకు బంగ్లాదేశ్ సుప్రీమ్‌కోర్టు న్యాయవాదుల సంఘం విజ్ఞప్తి చేసింది.

పరిస్థితి తీవ్రతను జనరల్ ఎర్షాద్ గ్రహించకపోలేదు కనుకనే ఆయన సైనికపాలనను దశలవారీగా ఉపసంహరించడానికి, రాజకీయ ఖైదీలను విడుదల చేయడానికి, ప్రాథమిక హక్కులను పునరుద్ధరించడానికి అంగీకరించారు. ప్రతిపక్షాలకు సహజంగానే ఇవి ఏవీ సంతృప్తికలిగించలేదు. సైనికపాలనను ఎత్తివేసి, తటస్థంగా ఉండే అపద్ధర్మ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్నికలు జరిపించాలని అవి పట్టుబడుతున్నాయి. సైనికపాలన కొనసాగినంతకాలం జనరల్ ఎర్షాద్ వాగ్దానాలకు విలువలేదని ప్రతిపక్షాలకు తెలుసు.

షేక్ ముజిబ్ హత్యానంతరం బంగ్లాదేశ్‌లో స్వేచ్ఛగా ఎన్నికలు జరిగి మళ్ళీ ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడనేలేదు. జనరల్ ఎర్షాద్ తమ పాలనకు చట్టబద్ధతని ఆపాదించుకొనేందుకు ప్రతిపక్షాలు పాల్గొనకపోయినా గత సంవత్సరం 'రెఫరెండం' నిర్వహించారు. (ఐదుశాతం లోపు ఓటర్లు మాత్రమే ఆ తంతులో పాల్గొన్నారుట.) ఇప్పుడు పార్లమెంటరీఎన్నికలు కూడా ఆయన ఆ పద్ధతిలోనే జరపదలచుకున్నారని వెల్లడి అవుతోంది. ప్రతిపక్షాలు పాల్గొన్నా, పాల్గొనకపోయినా వచ్చే జూన్‌నాటికి పార్లమెంటరీ ఎన్నికలు పూర్తిచేయ దలచామని ఆయన ప్రకటించారు. ప్రధానమైన రెండు ప్రతిపక్ష కూటములు తమ షరతులు నెరవేరందే పార్లమెంటరీ ఎన్నికలలో పాల్గొనబోమని స్పష్టంచేశాయి కాబట్టి సంఘర్షణ అనివార్యంగా కనిపిస్తోంది. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వం ఏర్పడినా దానిలో సైన్యం ప్రధానమైన పాత్ర వహించి తీరవలసిందేనని జనరల్ ఎర్షాద్ గతంలో నిష్కర్షగా చెప్పనే చెప్పారు. అందువల్ల ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమం బాగా బలం పుంజుకొని ఉధృతంగా సాగితేతప్ప సైన్యం కబంద హస్తాలనుంచి బంగ్లాదేశ్ ప్రజలకు విముక్తి లభిస్తుందని నమ్మటం కష్టం. జనరల్ ఎర్షాద్ ప్రతిపక్షాలలో అనైక్యతను సృష్టించి ఉద్యమాన్ని బలహీనపరచడానికి ప్రయత్నించటంసహజం. (కొన్ని ప్రతిపక్ష వర్గాలను తమవైపు త్రిప్పుకొనటంలో ఆయన ఇది వరకే కృతకృత్యులయ్యారు) ప్రతిపక్ష కూటముల నాయకులు ఈ ప్రమాదాన్ని గ్రహించి ముందు తమలోతాము కీచులాడుకొనటం మానాలి. ప్రలోభాలకు లొంగకుండా ప్రజాస్వామ్య వ్యవస్థపట్ల తమకు అచంచలమైన విశ్వాసంకలదని నిరూపించుకుని, ఆందోళనోద్యమాన్ని తీవ్రతరం చెయ్యాలి. ఉద్యమం తీవ్రతరం అయినప్పుడు దానిని అణచి వేసేందుకు బలప్రయోగం కూడా ఎక్కువలయి తీరుతుంది. ప్రజలు ఎన్నోరకాల త్యాగాలకు సిద్ధంకావలసి ఉంటుంది. ఒకప్పుడు పాకిస్తాన్ సైనిక పాలకుల నుంచి విముక్తిపొందడానికి ఎన్నోరకాల హింసలకు గురియైన తూర్పు బెంగాల్ ప్రజలు మళ్ళీ సైనికపాలన క్రిందనే త్రుగ్గవలసి రావటం విధివైపరీత్యం.

చౌక బియ్యం పథకంలో కేంద్రం ప్రమేయం లేదా?

ముఖ్యమంత్రి రామారావుగారు కిలో 2 రూపాయలకు బియ్యం ఇస్తూ బీదలకు ఎంతో మేలు చేస్తున్నట్లు మన రాష్ట్రంలోనేగాక దేశమంతటా గత 3 సం.ల నుండి విపరీతంగా ప్రచారం చేస్తున్నారు. ఇతరరాష్ట్రాల్లో కూడా కోట్లాది డబ్బు ఖర్చుచేసి ప్రకటనలు కూడా యిస్తున్నారు తన బొమ్మతో. వందకోట్లు భారత ప్రభుత్వం ఈ బియ్యం, గోధుమల క్రింద ఆంధ్రప్రదేశ్‌కే యిస్తున్నట్లులెక్కల వివరాలతో సహా 5-2-86న ఢిల్లీ నుండి ప్రకటించింది. అది చూడగానే రామారావుగారికి గంగెద్దు పుట్టాయి. దానికితోడు ఎన్నికల మూలంగా ఇంట నగరాల పేదవర్గాలోకాన్ని రామారావుగారి బియ్యం కుంటికోణం బయట బెట్టటానికి ఈ పథకం శివశంకర్‌గారిదే అన్న కీర్తిక పెట్టాయట. అందుకని ఈ పథకంతో కేంద్రానికి సంబంధం లేదంటూ 12 గంటల్లోపలే లెక్కలతో సహా ప్రజలను తప్పుద్రోవ పట్టించటానికైనా తంటాలు పడ్డాడు రామారావుగారు.

ఈ పథకంలో కేంద్ర ప్రమేయం లేదా?

అందరూ తెలుసుకోవలసిన రహస్యం ఇక్కడే వున్నది. ఏమిటంటే, కేంద్ర ప్రభుత్వం, కడుపు కాటకాలు వచ్చినప్పుడు ఆదుకోవటానికై అన్ని రాష్ట్రాల్లోనూ. తిండి గింజలు పోగు జేసి నిల్వ వుంచటం ఏటా చేస్తున్నదనే. అయితే అవి చాల కొద్ది పరిమాణంలోనే వుంటాయి. గత 20 సం.ల నుండి మన రాష్ట్రంలో మొదట వడ్లుగానూ. 7.8 సం.ల నుండి బియ్యంగానూ పోగు చేస్తూ వుంది. 1982 వరకూ 3.4 లక్షల టన్నులకంటే మించిలేదు.

పోతే 1983లో రామారావుగారు ముఖ్యమంత్రి అయినాక కిలో 2రూ. బీదలకు బియ్యం యివ్వాలిగాన 22 లక్షల టన్నులు కావాలని కోరటంలో 15 లక్షల టన్నుల వరకు మాత్రమే పోగు చేయటానికి (లెవీ రూపంలో) అంగీకరించి 5 లక్షల టన్నులయినా ప్రకారం వుంచి 10 లక్షల టన్నులు మన ప్రభుత్వానికిస్తూ వుంది. దీని కోసం గత 3 సంవత్సరాల్లో ఏటా 40 కోట్లు కేంద్ర ప్రభుత్వ నష్టం భరిస్తూనే వుంది. ఇది ప్రజలకు తెలియటం రామారావుగారి కీర్తికి భంగం కదా! పైగా యీసంవత్సరం కేంద్ర ప్రభుత్వం మారుమూల వున్న గిరిజన ప్రాంతాల్లోని బీదలకు ఆహార ధాన్యాలు చౌకగా అంద చేయటానికి అన్ని రాష్ట్రాలకూ కలిపి 45 కోట్లు కేటాయించింది. మన రాష్ట్రంలోని గిరిజనులున్న 9 జిల్లాల్లో 75 వేల టన్నులు బియ్యం కిలో 1-71లకే విడుదల చేసింది.

15 లక్షల 75వేల టన్నులబియ్యానికి యింకా గోధుమలూ కలిపి మొత్తం యిచ్చే కేంద్రం పబ్లిక్ ఒక్క మన రాష్ట్రానికే వందకోట్లు అని లెక్కలతోసహా అన్ని వివరాలూ యిచ్చింది మరియిది కేంద్రం పబ్లిక్ కాదా! ఆంధ్రపట్ల కేంద్రం చిన్నచూపు చూస్తుందన్న లోకటిపాట ఆక్షేపణకు పరాదానంగా యీ వివరాలు యిస్తూ ఇంత పబ్లిక్ ఆంధ్రకే మొక్కువగా ఇవ్వటం జరుగుతూ వుందని పబ్లిసిటీ బయట బెట్టింది కేంద్ర ప్రభుత్వం.

అన్ని రాష్ట్రాలకూ యిస్తున్న ధరలకే మాకూ యిస్తుంది గాని మాకు అదనంగా యేమీ యిస్తుంది కేంద్రం అని బుకాయిస్తూ ప్రజలను తప్పుద్రోవ పట్టించటానికి దొంగతర్కం లేవదీసారు. పది లక్షల 75 వేల టన్నుల ఆహార ధాన్యాలు కేంద్రం తరఫున ఏ రాష్ట్రానికీ యివ్వటంలేదు కనుక అంత పబ్లిక్ యిచ్చే పనే వుండదు. మంచి పనులు చేస్తే కీర్తి వస్తుంది. అది నాలుగు కాలాలపాటు నిలుస్తుంది కూడా. అంతేగాని మన మిగులు రాష్ట్రానికి ఎందుకూ పనికి రాని యీ కిలో 2 రూ. పథకంనెత్తి నేమకొని కీర్తికోసం దాన్ని పదల్లేక చౌకగా కిలో 1-75ల నుండి 2-25 లకు లోపుగా అందరికీ చాలినన్ని మంచి తాజాబియ్యం దొరికేరాష్ట్రాన్ని 200ల కోట్ల డబ్బు నాశనం చేసి అప్పుల పాలు చేస్తూ వుంది చాలక ఎందుకు ఈ ప్రయత్నాలు? కష్టజీవులకు సంవత్సరానికి 60 కేజీలిస్తూ అందులోను 12 సం.ల పిల్లలకు యివ్వకుండా ఏమిటి బీదలకు సహాయం చేసేది?

ఈ పబ్లిక్ బియ్యం పలితంగా అవినీతి పరాకాష్ట చేరింది. చిన్న, పెద్ద రైస్ మిల్లులు కొన్ని దివాళాలు తీసి రామారావుగారికిబడి ఆలో రామకృష్ణా అంటూ ఏడుస్తున్నారు. రైతులకు ధర రాకుండా అడ్డుపడుతూ కేంద్రం వడ్లధర పెంచటం లేదని రోజూ నిందారోపణలు. కేంద్రం రైతులను యిష్టం వచ్చినట్లుఅమ్ముకోమని రైతులకు అనుమతి ఇస్తే అన్ని రాష్ట్రాలూ పంతోషంగాదాన్ని ఆచరణలో బెడితే మన రాష్ట్రంలోని ఒక జిల్లా నుంచి మరొక జిల్లాకు కూడా బియ్యం పోకుండా చేశాడు. రంగుమారిన బియ్యాన్ని రైతులను స్వేచ్ఛగా అమ్ముకోనిస్తే వాళ్ళకు ధరా వస్తుంది. కడుపు ప్రాంతాల వారికి చౌకగా బియ్యం అందుతాయి కదా!

పవర్‌కార రైస్ మిల్లుల పరిశ్రమ బెట్టి రాష్ట్రంలో వడ్లన్నికొనిపిస్తున్నానంటూ 85 సవంబరులో అరచేతిలో వైకుంఠం చూపిస్తిరి కోట్ల డబ్బు ప్రకటనలకు ఖర్చుదప్ప ఒక్కటన్ను కూడా కొనలేదు గదా? మళ్లా అదే పాతపాట రంగుమారిన ధాన్యానికే పాడాడు. ఎన్ని బస్తాలు కొన్నారో సెలవిస్తారా?

ఇప్పుడు లెవీ 10.12 లక్షలకు పైగా బియ్యం సేకరించాడు. ఇంకా యేవరికీ వడ్లిట్లు యివ్వలేదు. వడ్లిట్లు యిస్తే 20 లక్షల టన్నులకు పైగా బయటి రాష్ట్రాలకు బియ్యంపోతాయి. అపలే మనరాష్ట్రంలో కరువుప్రాంతాలేర్పడ్డాయి. ఇప్పటికే వడ్ల ధర పెడుగుతూ వుంది. రైస్ మిల్లర్లకూ శనితప్పదు. జూన్, జూలై నెలలు వచ్చేవరకు కిలో 4 5రూ. కూడా బియ్యం దొరకవు.

ఈ పథకానికీ, కేంద్రానికీ ఏమీ సంబంధం లేదు. ఇది నా పథకమే అని రామారావుగారు అంటున్నారు కనుక రైతుల బియ్యం స్వేచ్ఛగా అమ్ముకోనట్లు వెంటనే దర్యాప్తీమకోమని కేంద్రాన్ని పత్తిడి బెట్టడం రాష్ట్ర నాయకుల కర్తవ్యం. రెండోది కేంద్రం తాలూకు బియ్యం విడుదల చేయకుండా ప్రస్తుతానికి అవటం కేంద్ర ప్రభుత్వానికి తప్పనిపని. అప్పుడే కథ మలుపు తిరుగుతుంది.

-తుమ్మల గోపాలకృష్ణయ్య

"పురుషాయితం"-"హస్తప్రయోగం"

ఆర్యా, ఆయుర్వేద శిరోమణి, శ్రీ రాజరాజేశ్వర శర్మగారు, ఆంధ్రపత్రిక పాఠకుల కెందరి సమస్యలనో పరిష్కరిస్తూ అందరికీ ఉపకరించేలా ప్రాస్తున్న వివరాలలో "పురుషాయితం" "హస్తప్రయోగం"పై దాని గుమ్మనూరు రమేష్ బాబు ది. 26-1-1986 తేదీ ఆంధ్రపత్రిక దిన పత్రికలోని "లేఖల"ద్వారా వారిని విమర్శించటం గర్హించదగినయున్నది.

అందుకు శ్రీ రాజేశ్వర శర్మగారు 4-2-1986 తేదీన తమ పత్రికలోని లేఖలలో ప్రచురించిన సమాధానం కూడా చూచాను. శ్రీ శర్మగారి సమాధానం కొంత అసంపూర్ణంగా ఉన్నదని తోచినేను వ్రాయ వంపీడ్డుడనైనాను.

"హస్త ప్రయోగాల" విధానాలను వాత్స్యాయనుడు తెల్పాడు. వాటి ప్రయోజనం కాత్కాలికమే అయినా అనర్థానికి హేతువవుతుంది. సాంసారిక జీవితమునకు అనర్హత నపుంస కత్వము ప్రాప్తిస్తుంది.

పై వివరాలలో పాశ్చాత్య వైద్య విజ్ఞానంలో ఎప్పటికప్పుడు తప్పుడు విధములను కనిపెట్టి ప్రపంచములోని యావత్ ప్రజానీకాన్ని పెడత్రోవకు నడిపిస్తున్నవారి వాదనలు శిరోధార్యములయినవి ఈ డాక్టరు రమేష్‌బాబు లాంటి అమాయకులకు, బిందువును శుద్రవరచిన అది ఓజస్సుగా మారి ఆయుర్దాయము పొడిగించుటయేకాక దైర్య సాహసము కల్గి, శేషోపంతుడైన అత్యంత ప్రజ్ఞాశీలి కాగలడు. యీ బిందువును పోగొట్టుకొనిన సారహీనుడై ఆయుక్షీణతపొంది త్వరలో మరణించును. సంపూర్ణ ఆరోగ్యము కోడువాడు వీర్యనష్టం కాకుండా భద్ర పరచు కొనవలయును.

ప్రాంతుదేశస్తుడు డాక్టరు. డయోలాయా అన్న విషయం చూడండి. "మానవ శరీర బాధ్యతకు, మానసిక వికాసమునకు, ఏకాగ్రతకు, సూక్ష్మజ్ఞానము పొందుటకు యీ వీర్యమును సర్వ విధముల కాపాడు కొనవలయును"

డాక్టరు. ఇ. ఏ. మిల్లరు, ఇంగ్లాండు దేశస్థుడు శుక్లము తయారగుటలో శరీరములో ఎంతో విలువైన వరిశుద్ధమైన రక్తము ప్రధాన భాగమైయున్నదనిచెప్పి. ఆకారణమున పురుషుడు తన రేతస్సును భద్రము చేసుకొనుచూ తన ఆరోగ్యమైన జీవనము కాంక్షించి జీవితములో కొంత బ్రహ్మచర్య వ్రతము కొనసాగించుట అవసరమని యావత్ ప్రపంచ వైద్యవేత్తల ఏకాభిప్రాయమని అన్నారు.

శ్రీసంగమ విషయమున గ్రీకు దేశస్తుడు "సోక్రటీసు" నకు మన్నూ అయన శిష్యునికిన్ని జరిగిన సంభాషణ సారాంశము చూడండి.

శ్రీసంగమముఎన్నిసార్లు చేయవలెనని జీవితములో వొక్కసారి అనెను. దానితో కాకపోయిన పంవత్సరమున కొక్కసారి అనెను. దానితో తృప్తికాని యెడల నెలకొక సారని చెప్పెను. అప్పటికీ ఉండకపోతే నెలకు రెండుసార్లు, కాని అల్లు చేయువారికి మృత్యువు త్వరగా సమీపించునని హెచ్చరించెను.

కనుక దాగువడదలచిన ప్రతి మానవుడు అనుభవజ్ఞులైన శ్రీ రాజరాజేశ్వర శర్మగారి లాంటి పెద్దల వాక్యములను హృదయతతో పాటించి దీర్ఘకాల చెందగలరు. అట్టివారే దేశ ప్రజా శ్రేయస్సు కోరి కావలసి యున్నారు.

దావులూరు వాసుదేవరత్నం. 2వ లైను, బ్రాడీపేట, గుంటూరు.

విలువ ఏమిటి?

ఆర్యా, వంశాల్ ఒప్పందానికి అందరూ హర్షం వెలిబుచ్చారు. ప్రభుత్వం ఏర్పడటంతో ఊపిరి పీల్చుకున్నారు కాని ఒప్పందం నెరవేరే సమయం అవన్నమయ్యేసరికి ఎన్నో సమస్యలు ఎదురవుతున్నాయి. ఇప్పుడు ఎన్నో అభ్యంతరాలు లేవదీస్తున్న శ్రీ భజన్‌లాల్ ఒప్పందం జరిగినసమయంలో ఎందుకు మిన్నకుండిపోయారు? ఇప్పుడు చండీగఢ్‌ను తంతాల్‌కు అప్పగించే పనయం దగ్గరయ్యే సరికి ఆయన అభ్యంతరాలు చెప్పటానికి కారణమేమిటి? దాని వెనక కేంద్రప్రభుత్వ హస్తమేమీ ఉందా? ఇకపోతే ఇప్పుడు హర్యానా ప్రతి పక్షాలు చండీగఢ్ అప్పగింతకు, హిందీ ప్రాంతాల ఎంపికకు వ్యతిరేకంగా సమ్మె నిర్వహించబోతున్నాయి. మరొక వంక మాధ్యూకమీషన్ స్టేట్‌మెంట్స్ అయోమయంగా ఉన్నాయి. ఏదైనాఒప్పందాన్నిగౌరవించవలసినవారే దాని అమలుకు సహకరించకపోతే ఇక వాటికి విలువ ఏమిటి? ఇక ఏ రాష్ట్ర ప్రభుత్వం మరే ఇతర ఒప్పందాన్ని మన్నిస్తుంది? దానిని అలుసుగా తీసుకుని తీవ్రవాదం తన విషపు కోరల జాడదా! కాబట్టి అదర్శవంతంగా ఈ ఒప్పంద అమలుకు కృషి చేసే ప్రజలలో మరే విధమైనభావనలకు స్థానం కల్పించకుండా మన నాయకులు ప్రయత్నిస్తారని ఆశించవచ్చా?

విమివకవి సత్యకాయదాబు. కందెవు వారి వీధి, పలమెం.533 229.



ఉత్తరకాండ

9 వ సర్గ

-: దశగ్రీవుడు :-

ఏవముక్తా తుసాకన్యా రామః కాలేన తేన చిన్
జలయామాస వీభత్సం రక్షోరూపం మదాదుణమ్ 28

దశగ్రీవం మహాదంష్ట్రం నీలాంజనచ యోపమం
తామ్రోష్ఠం వింశతిభుజం మహాస్యం దీప్తమూర్ధజమ్ 29

కైకసి విక్రవమజ్జి వేవిస్తూ ఉండగా కొంతకాలానికి ఒక కొడుకు పుట్టాడు. రాక్షసరూపం- పరమ దారుణంగా ఉంద రూపం. పది తలలూ, విడుపాటి కోరలు. ఎర్రని పెదవులు ఇరవై భుజాలు, విశాలమైన ముఖం, ప్రకలుచిమ్మే శిరోజాలూ. కాటుకరాశి పోసినట్టు చూడదానికి భీభత్సంగా ఉన్నాడా కొడుకు.

తస్మిన్ జాతేతు తత్కాలే సత్వాల కటశాన్వితాః
క్రవ్యాదాశ్చావ సన్యాని మండలాని ప్రదక్షిణమ్ 30

ఆ కొడుకు పుట్టిన సమయమందు మంటలు కక్కుతూన్న నోళ్లతో మునలి పక్కలూ తోడేళ్లు గ్రద్దలూ అవసత్య మండలాకారంగా తిరిగాయి.

[సశేషం]

దినఫలం

20-2-1986 గురువారం శక సం. 1907 - ఫాల్గుణం - 1

మేషం: ఎవరు అయినవారు? ఎవరు కారు? ఎవరు దక్షంగా పనిచేసేవారు? అని తెల్సుకోలేక బాధపడుతారు. ఏమయినా దినమంతా క్రమించి మేలుపొందుతారు.

వృషభం: ధనాదాయమున్నది. వ్యాపారాన్ని పెంచే యత్నాలు చేయగలరు. వివరీతమైన ఖర్చు వెంటపడుతుంది. మాట సాగనీయని పెద్దలుంటారు.

మిథునం: స్థితిగతులందు యిబ్బందిరాక తప్పని స్థితి. కొందరు గ్రామాంతరం పోవలసిన స్థితి ఏర్పడుతుంది. మీకొరకో, సంతతికొరకో చేసే ఉద్యోగయత్నాలు యివ్వట్లో నెరవేరవు.

కర్కాటకం: గ్రహించండి. దినమంతా ఉత్తమోత్తమం. మాటకు విలువ చేకూడుతుంది. రాజకీయంగా ఒక అంతస్థు పైకి పోవున్నాడు.

సింహం: పదవకాశాలు అన్నిరంగాలలో లభ్యంకాగలవు. ఎంతోకాలంగా ఆశపడుతున్న యంత్ర వ్యవహారం ఈ దినం ఒక నిర్ణయానికి రానున్నది.

కన్య: దూరభారాలకు మీరు ప్రయాణించుట క్షేమంగాదు. ప్రయాణ సంబంధంగా "దినం" కలవిరాదని గ్రహించాలి. కొందరకు డబ్బు సంబంధమైన చికాకు తొలగుతుంది.

తుల: చికాకులు తొలగుతాయి. మీ బాట రాదబాట అవుతుంది. మీ మాటకు బాగా విలువ పెడగుతుంది. అంతోయింతో అదాయముంటుంది.

వృశ్చికం: రాజకీయంగా ఒకానొక మిత్రునివలన మేలు పొందుతారుగాని, అది సర్వసాధారణమైనది, శాశ్వతమైనది. గ్రహించాలి.

ధనుస్సు: ఉత్తమ పలదాయక దినం. ధనవిషయంలో ఏమాత్రం లోపం లేని దినం. విద్యావిషయకంగా కొంత పెంపు కనిపించక తప్పదు, గ్రహించాలి. వ్యాపారలోపం కనిపిస్తుంది.

మకరం: దూరభారాలకు పోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది కొందరకు, కొందరకు వ్యాపారీత్యా ప్రయాణం చెప్పవలసి ఉంటుంది. రాజకీయంగా క్రమించుట వృధా!

కుంభం: మాతన మిత్రులు చేడుతారు, ఆశించి క్రమించే వ్యవహారాలందు మేలు చేకూడుతుంది. కొందరకు వాహనం లభ్యమయ్యే పరిస్థితి యున్నది.

మీనం: మాటకు విలువ పెడగుతుంది. వ్యాపారవిషయంలో మేలు చేకూడుతుంది. వృత్తియందు కొంతమేలు చెప్పదగిన దినం. ఏది ఎలాగున్నా స్తోత్ర పాఠకులమాత్రం యింటికి రానీయవద్దు.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

డెయిలీ సీరియల్

కాలస్వప్నం

ఇచ్ఛాపురపు రామచంద్రం

(గత సంచిక తరువాయి)

44

ఆత్రంగా ఆరను రివీవింగ్ సెట్ వేపే చూస్తున్నాడు చెప్పబోయినా వెయ్యకుండా. మాస్కోతో త్వరగా మాట్లాడాలి... త్వరగా...

"యస్..." వొచ్చాడు శ్రీ శర్మ.

"చెప్పండి." ఆత్రంగా అన్నాడు డైరక్టర్.

"విశాఖపట్నం మీద- అర్బిట్‌లో తిరుగుతున్న డివైస్... 26వ తేదీ సాయంత్రం 6 గంట మువ్వయి నిముషాలకు- బ్లాస్ట్ కొడుతుంది. అదృశ్యమయిన ఒక విదమయిన వేవర్... (అవిరి) దట్టంగా క్రిందకు దిగడం ప్రారంభిస్తుంది. అది నేలకు చేరిందో... మనుషులను స్పృశించిందో... వారినవి పరి..."

"మరెలా? మనం మరో రాకెట్‌నో... కాటవైట్‌నో పంపి..."

ప్రయోజనముండదు. ఆ డివైస్‌ని అమెరికా రిమోట్ కంట్రోల్‌లోనే ఉంచినా- దానిని మనం కనిపెట్టామనీ, ఎదుక్కుంటున్నామనీ యునైటెడ్ స్టేట్స్‌కి తెలియకూడదు. మనం చాలా అమాయకంగా... ఏమీ ఎరుగనట్లే ఉండాలి. డివైస్ పని చేయకూడదు. అప్పుడే వాళ్ళకి బుద్ధొస్తుంది. శేలుకుట్టిన దొంగలా వోడు మూసుకుని తమని తాము శంకించుకుంటాడు."

"బాగుంది. కాని...ఎలా?"

"ఒక పాడ్కులా చెబుతాను. నోట్ చేసుకోండి..." అంటూ శ్రీ శర్మ చెబుతూంటే- గోపాల్ తీసుకున్నాడు.

"నేను చదువుతాను. మీరు వెరిఫై చేయండి..." అంటూ చదివాడు. విశాఖకి సంభవణంతా రికార్డు చేయబడుతూనే ఉంది.

"దీనివి... డిటొనేటర్స్‌తో విశాఖపట్నం ఏరియాలో వాలుగైదువోట్లు..."

"నాలుగయిదు చోటులో?"

"జాగ్రత్త కోసం. ఎందుకయినా మంచిదని..."

"సరే."

"సాయంత్రం... అరుగంటల మువ్వయి నిముషాలు... కావదానికింకా రెండు మూడు నిముషాలుంది... డిటొనేటర్స్ బ్లాస్ట్ కొడాయి. అన్నట్లు...వీటిని బహిరంగంగా ఉండే ప్రదేశాలలో ఏర్పాటు చేయకూడదు..."

"ఎందుకని?"

"ఆ ఏరియాని అమెరికా పెలివైట్‌చేస్తూ ఉండవొచ్చు. మీరిలా డిటొనేటర్స్‌తో ముందు జాగ్రత్త తీసుకుంటున్నారని తెలిస్తే- అది మరో ఎత్తు వేయవచ్చు కనుక- పెలివైట్ కావడానికి అనుకూలం కాని... రహస్య స్థలాలో.. అంటే పైకప్పు ఉన్న చోట్లు... వీటినేర్పాటు చేయండి..."

"యస్ సర్..."

"అరుగంటల ఐరవై తొమ్మిది నిముషాలకు మొదటివగం డిటొనేటర్స్‌ని బ్లాస్ట్ చెయ్యండి..."

"మొదటి వగమా?..."

"అంటే... అర్ధంకాలేదూ? అరు డిటొనేటర్స్‌లో మూడింటిని అరుగంటల ఐరవై తొమ్మిది నిముషాలకు... రెండవవగం మూడింటినీ అరుగంటల మువ్వయి నిముషాలకూ బ్లాస్ట్ చేస్తాడు. పైన ఆ డివైస్ అరుగంటల మువ్వయి నిముషాలకు బద్దలై- సాంద్రమూ... అదృశ్యమూ అవ వేవర్ క్రిందకి దిగుతూంటుంది. డిటొనేటర్స్ బ్లాస్ట్ అయి- తేలికయినదీ కంటికి కనిపించదిదీ అవిరి వంటి పొర- పైకి లేస్తూ ఉంటుంది..."

"ఊ." ఉత్సాహంగా... ఉత్కంఠగా అన్నాడు గోపాల్.

"పైమంది- మానవ ప్రాణాంతకమయిన వేవర్...మెల్లగా- క్రిందకి: క్రింద నుంచి- ఆ వేవర్‌కి రిపెల్లెంట్ అయిన (విరుగుడు పదార్థం) అవిరి-పైకి: అది- భూమి మీదకి: ఇది- ఆకాశంవేపుకి... ఒకదానికొకటి- శత్రువుల్లా... ఎదుర్కుని..."

"చెప్పండి శర్మా!" ఆత్రత పట్టలేకపోయాడు గోపాల్.

"ఇంకేముంది చెప్పడానికి? రెండుపొరలూ ఆకాశంలో ఢీకొంటాయి. జరగవలసిందదే. రెండు పొరలూ ఒకదానికొకటి తినేస్తాయి. మొత్తానికేమీ జరగదు. వల్లిపై అయిపోతుంది. డియర్ గోపాల్...మాట్లాడరేం?"

"అదికాదు. ఆ వేవర్ క్రిందికిదిగే వేగమూ... అదీ..."

"చాలా ముఖ్యంకాదు. ఆ డివైస్ బ్లాస్ట్ ఐతే చాలు. మన డిటొనేటర్స్ ఎమిట్ (విడుదల) చేసే అవిరి- వృధా కాకుండా రెండు అవిర్లూ ఆకాశంలో ఏ ఎత్తులో ఢీకొన్నా బాధలేదు. పైమంది ఆ వేవర్ భూమిని చేరే లోపల జరగాలంటే, చివరకి- పది పదిహేను మీటర్ల ఎత్తున జరిగినా బాధలేదు."

"అర్థమైంది."

"ఐతే యిక మీ ఏర్పాట్లు మీరు చేసుకోండి. ఒక ముఖ్య విషయం...ఇది ఎవరికీ తెలియకూడదు."

"ఏం?"

"ముందుగా తెలిస్తే చాలా పెద్ద అలజడి జరుగుతుంది. విశాఖపట్నం వాస్తవ్యులు- పారిపోయేందుకు ప్రయత్నిస్తారు. దాంట్లు పడుతుందంటే ఎంత గందరగోళమౌతుందని! సైక్లాన్ పడుతుందంటేనే... వివరీతంగా అలజడి చెలరేగింది. మరచిపోయారా?"

"కాని- మనం- ఆ బాంబువల్ల ఏమీ జరగకుండా రక్షిస్తాంగా?"

"మనవాళ్ళు మన సమర్థతని విశ్వసించడం మరి. మనం భారతీయులం..."

"నిజమే. అతి రహస్యంగానే ఉంచుతాం."

"ఓ.కె. గుడ్‌లక్."

"థాంక్యూ."

ముఖానికి పట్టిన చెమటను తుడుచుకున్నాడు గోపాల్.

★ ★ ★

సింహాచలం పంపెంగలకి; అనాసపళ్ళకి, అందమయిన విశ్వవిద్యాలయానికి పేరు పొందిన విశాఖపట్నం అమాయకంగా తన పనేదో తాను చూసుకుంటూంది. దానికి- తనపై- కక్ష్యలో తిరుగుతున్న భయంకరమయిన- బాంబులాంటి పరికరం గురించి తెలియదు: దానినెదుక్కుండుకని- ఆంధ్రా యూనివర్సిటి.. వదకొండంతస్తుల జీవిత భీమా భవనం- జీవనసౌధ... బ్యాలెడు ప్లేషన్... ఈవాడు కాంపౌండ్... పాత పోస్టాఫీసు... సింధియా... గోపాలపట్నాని కవతలా, నావల్ ఆర్మమెంట్ డిపో యూరదపొడ్కు... యిలా చాలా చోట్ల డిటొనేటర్స్ ఏర్పాటయ్యాయనీ తెలియదు. కె.జి.హెచ్. (కింగ్ జార్జి హాస్పిటల్)లో వర్షన్లు రోగులకు ఆపరేషన్లు చేస్తున్నాడు విజీగా. ఈ మధ్యనే ప్రారంభించిన బ్రేయిన్ ప్లాన్డింగ్ లాబొరేటరీ ఎవరి మెదడునో పరీక్ష చేసేస్తూంది.

టవర్ క్లాక్- అరుగంటల ఐరవై తొమ్మిది నిముషాలు చూపుతోంది నిటీ బస్సులూ... సినిమా హాళ్

జర్సీ ఆవుల జాడ ఏది?

పీలేరు, ఫిబ్రవరి 19 : చిత్తూరు జిల్లాలో అనేకమంది రైతులు పలు గ్రామాల నుంచి వారి శక్తికొద్దీ అప్పులు చేసి విదేశీ జర్సీ ఆవులకై డిపాజిట్ పైకంగా రు. 500 నుంచి రు. 5,500 వరకు ముందుగా ఆయా పంపిణీదారులకు చెల్లించినట్లు రైతులు పేర్కొన్నారు.

ఈ జర్సీ ఆవులు ఒక సంవత్సరం క్రితం వస్తాయని జర్మనీవారి సహకారంతో ప్రత్యేక విమానములద్వారా ఇండియాకు అతితీవ్ర ప్రదేశాలకు చేడుకోగలవని, అక్కడనుండి వాటిని రవాణాచేసి రైతులకు వంపిణీ చేయడం జరుగగలదని లోగడ అధికారులు తెలిపారు.

కానీ ఈ ఆవులు ఎంతకు రాకపోవడంవల్ల రైతులు అప్పులలో మునిగి, బ్యాంకు బుణాలనుకూడా చెల్లించలేకపోవడమేకాకుండా ప్రస్తుతం వీరు అప్పులకు కట్టిన డిపాజిట్ పైకానికి వడ్డీలు కూడ గిట్టక దాదాపడుతున్నారని, ఈ విషయమై పంపిణీదారులు అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకొని, విదేశీ జర్సీ ఆవులను రైతులకు యివ్వడమోలేకవారు కట్టిన పూర్తి పైకం తిరిగి వారికివాపసు చేయడమో చేయాలని పలువురు రైతులు వారి ఇబ్బందులను వ్యక్తం చేస్తున్నారు. (క)

వసూలుకాని అప్పులు : బ్యాంకుల ఆందోళన

పీలేరు, ఫిబ్రవరి 19 : చేతివృత్తుల వారికి, పాడిపరిశ్రమకు, గొర్రెపెంపకానికి మామిడిచెట్లకు పట్టుపురుగు రైతులకు ఇచ్చిన పల్పిడి బుణాల తీరును గురించి స్థానిక తనఖా బ్యాంకు ఆవరణలో బ్యాంకర్ల సమావేశంలో జరిగిన బ్యాంకు మేనేజర్లు ప్రసంగించారు. ఈ సమావేశానికి మదనపల్లె పబ్లికలెక్టరు కె. వినోద్ అగర్వాల్ అధ్యక్షత వహించారు. ఇచ్చిన బుణాల్లో కొన్నిమాత్రమే వసూలవుతున్నాయని, మేనేజర్లు తెలిపారు. పీలేరు, పెద్దగొట్టిగల్లు, ముదులవేములు, యర్లమంద గ్రామాల్లోనిరైతులు కొందరు బుణాలు చెల్లించటంలేదని వారిపై పీలేరు పోలీసులకు ఫిర్యాదు చేశామని పీలేరు బ్యాంకు మేనేజరు తెలిపారు.

22న బెల్లంపల్లిలో నేత్ర చికిత్సా శిబిరం

బెల్లంపల్లి, ఫిబ్రవరి 19 : రాయల్ కామన్ వెల్త్ సొసైటీ ఫర్ ద బ్లయిండ్" వారి సహకారంతో స్థానిక లయన్స్ క్లబ్ ఈనెల 22 నుండి 28 వరకు 3వ గ్రామీణ ఉచిత నేత్ర చికిత్సా శిబిరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతుందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా॥ డి. మధుసూదనరావు చెప్పారు. ఈ శిబిరములో కంటి ఆపరేషన్లు చేయించుకొన్నవారికి ఉచితంగా కంటి అద్దాలు, ఉచిత భోజనవసతులు కల్పించబడుతాయని ఆయన అన్నారు. వరంగల్ మహాత్మగాంధి స్మారక ప్రభుత్వ ఆసుపత్రి సందర్శనేత్ర చికిత్సా విభాగానికి చెందిన వైద్యనిపుణులు ఆపరేషన్లు నిర్వహిస్తారని డా॥ మధుసూదనరావుఅన్నారు. (క)

క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం అవసరం

గిద్దలూరు, ఫిబ్రవరి 19 : జిల్లాలో చెస్సీస్ కోర్టులు ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేసుకుని రెండవస్థానం వహించిన గిద్దలూరు చెస్సీస్ అటలో అభివృద్ధి చెందినందున రాష్ట్ర స్థాయిలో ఉత్తమ క్రీడాకారులుగా పేరు ప్రఖ్యాతులు పొందాలని, సు 22 వేల ఖర్చులో ఏర్పాటు చేసుకున్న రిక్రియేషన్ క్లబ్ చెస్సీస్ కోర్టులకు ఫ్లడ్ లైట్లు ప్రారంభిస్తూ ఏర్పాటుచేసిన సమావేశంలో స్థానిక శాసన సభ్యులు శ్రీ విడతల రంగారెడ్డి క్రీడాకారులను కోరారు.

యీ సమావేశానికి యుకృష్ణ మేజిస్ట్రేటు శ్రీ వై. వి. రామకృష్ణ అధ్యక్షత వహించారు. జాతీయ వాలీబాల్ క్రీడాకారులు, మార్కాపురం, డి. యస్. పి., శ్రీ పి. వి. రమణారావు క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలని కోరారు. రిక్రియేషన్ క్లబ్, అధ్యక్షులు శ్రీ వై. వెంకటరెడ్డి సమావేశములు వందారు. చెస్సీస్‌కోర్టు కార్యదర్శి శ్రీ డి. పి. మనోహర్ నివేదిక చదివారు. ఫ్లడ్‌లైట్ కోర్టును డివిజనల్ పారెస్టు అధికారి శ్రీ పి వి. పద్మనాభం ప్రారంభించారు. శ్రీ ఆంజనేయశాస్త్రి వందన సమర్పణ చేశారు. (క)

సుప్రీంకోర్టు స్టే : నిరుద్యోగులకు నిరాశ

పెద్దపల్లి, ఫిబ్రవరి 19 : ప్రభుత్వ సంస్థలలోని ఉద్యోగాలు నియామకం ప్రకటనద్వార కాకుండా ఎంప్లాయిమెంటు ఎక్స్ ఛేంజ్‌లు ద్వారానే విధిగా జరిపించాలనే సూత్రాన్ని అమలు పరచాలని ఇటీవల సుప్రీంకోర్టు జారీ చేసిన "స్టే" వల్ల లక్షలాది నిరుద్యోగులు నిరాశ చెందుతున్నారు. లోగడ హైకోర్టు తీర్పు ప్రకారం పత్రికా ప్రకటనల ద్వారా ఉద్యోగాల భర్తీ చేయవచ్చుననే ఉత్తర్వుననుసరించి పలువురు యువకులు తమ ఎంప్లాయిమెంటు కార్డులను రెన్యూవల్ చేయకుండా మరిగిపోవుటకు అస్కారం కలిగింది. ఇప్పుడువారు మరల క్రొత్తగా ఎంప్లాయిమెంటులో రిజిస్టర్ చేసుకొనే సమయంలో వారి సీనియారిటీ పోవుటయేకాక వారికి తిరిగి ఉద్యోగాల నిలువుకు దూరమైపోగలరని భయాందోళన కూడా వారికి కలుగుతోంది.

ప్రభుత్వం వారి అవకతవకల ఉత్తర్వుల వల్ల అనేకమంది నిరుద్యోగులైన యువకులు ఇక్కట్లు పాలవుతున్నారు. ఈ పరిస్థితి గ్రహించి ఎంప్లాయిమెంటులో రెన్యూవల్ కాకుండా మరిగిపోయిన అభ్యర్థుల రిజిస్ట్రేషన్లను ప్రత్యేక ఉత్తర్వు ద్వారా వాటిని రెన్యూవల్ చేయించి వారి సీనియారిటికి భంగం కలుగకుండా చేసి రానున్న ఉద్యోగాలలో వారు పాల్గొనేటట్లు, చేసినచో లక్షలాది నిరుద్యోగ యువకులకు కొంత ఊరట కలుగువచ్చునని భావిస్తున్నారు. (క)

కేదారిపురంలో గృహనిర్మాణం

పెద్దపల్లి, ఫిబ్రవరి 19 : ఆంధ్రా బ్యాంకు స్టేట్‌బ్యాంకు, శ్రీ విశాఖ గ్రామీణ బ్యాంకులు మంజూరుచేసిన 7 రిక్షాలు 1 పైపుమిషను 2 సైకిల్‌షాపులు 1 కుట్టుమిషనులు 1 గుర్రపుబండిని పథకములను కొనుగోలు బుణ సహాయం అందజేసినట్లు శ్రీ కాకుళం జిల్లాకలెక్టర్ శ్రీ హెచ్.ఎన్. బ్రహ్మ తెలిపారు.

10 గృహాశయి, కోళ్ళపారంలను ఆయన ప్రారంభోత్సవం చేశారు. దీనికి రు. 4 స్వరలక్షలు ఖర్చు అయిందని ఆయన తెలియజేశారు.

అంతకు ముందు పేదరిపురంలో రు. 3 లక్షల వ్యయంతో 48 ఇండ్ల కాలనీకి ప్రారంభోత్సవం చేశారు. జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ చిత్రినాథరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. పెద్దపల్లి పబ్లికలెక్టరు శ్రీ చినాయి కుమార్, గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఈ కనక సంబర, ప్రజాసంబంధాధికారి డా॥ పి. రంగారావు ప్రభృతుల కార్యక్రమంలో పాల్గొన్నారు. (క)

పెద్దలు కుదిర్చిన పెళ్ళిళ్లే మంచివి

చింతకలూరిపేట, ఫిబ్రవరి 19 : కుటుంబ నియంత్రణ పథకమంగా జరగాలంటే స్త్రీలు విద్యావంతులై యుండాలని జనవరిలో ఇక్కడి మండి రంగనాయకులు కళాశాల విద్యార్థినులు 40 మంది 20 గ్రామాల్లో గల 500 మంది స్త్రీలకు. వారికి సంబంధించిన విషయాలపై అభిప్రాయ సేకరణ జరిపినపుడు కుతూహలమైనది.

ఎక్కువమంది తల్లిదండ్రులుకుదిర్చిన వివాహాలు మంచివని, స్త్రీలకు అస్తి హక్కు కలిపిస్తే వారి స్థితిగతులు మెరుగుపడగలవని, వివాహ సమయాలలో చేసే ఖర్చులు అనవసరమని, మొదలగు అభిప్రాయాలు వెల్లడి అయాయి. (క)

పీలేరులో కిరోసిన్ కొరత

పీలేరు, ఫిబ్రవరి 19 : పీలేరు, రొంపిచెర్ల, చిన్నగొట్టిగల్లు, యర్రవారిపాళెం, కంభంవారిపల్లె మండలాల్లో కిరోసిన్ కొరత ఏర్పడినందున ఎన్నో యిబ్బందులకు గురవుతున్నట్లు వాడకందార్లు తెలియజేశారు. పీలేరు, కంభంవారిపల్లె మండలాలకు 59,000 (వేల) లీటర్లు కావల్సివుండగా 30 వేల లీటర్లు మాత్రం ఇచ్చినట్లు డీలర్లు ఆరోపిస్తున్నారు.

కిరోసిన్ పక్రమంగా అందునట్లు ఏర్పాట్లు చేయాలని వినియోగదారులు కోరుతున్నారు. (క)

చలపతి-గణపతి — కళాభి

పురోగమిస్తున్న చిత్తూరుజిల్లా గ్రంథాలయ సంస్థ

దాదాపు 30 ఏండ్ల పాటు కునికిపాట్లు పడుతున్న చిత్తూరుజిల్లా గ్రంథాలయ సంస్థ ఇప్పుడిప్పుడే స్థబ్దతనుండి మేల్కొని పురోగమనం వైపు మెల్లగా నడవ వారంభించినది, ఇందుకు జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రస్తుత అధ్యక్షులు శ్రీ శేషారెడ్డి ఎంతయినా అభినందనీయులు. వీరు 1983 నవంబరులో సంస్థ అధ్యక్షునదనిని చేపట్టారు.

1952లో అప్పటి మద్రాసు లైబ్రరీల చట్టంప్రకారం జిల్లా గ్రంథాలయం ప్రారంభింపబడినది. ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయాల చట్టం (1960) ప్రకారం పౌర గ్రంథాలయశాఖ విభజించబడి శాఖా అధ్వర్యములో గ్రంథాలయ సంస్థలు ఏర్పడినవి. ప్రస్తుతం చిత్తూరు జిల్లా గ్రంథాలయసంస్థ అధ్వర్యములో 30 శాఖా గ్రంథాలయములున్నవి. అందులో 4 ప్రథమశ్రేణి గ్రంథాలయములు. అవి చిత్తూరు, తిరుపతి, శ్రీకాళహస్తి, మదనపల్లిలో వున్నవి. ద్వితీయ శ్రేణి-9, తృతీయశ్రేణి 17 ఉన్నవి. ఇవిగాక 8 గ్రామీణ గ్రంథాలయాలు 25 పుస్తక పంపిణీ కేంద్రములుకూడా సంస్థ అధ్వర్యమున పనిచేయుచున్నవి. ఈ సంస్థ అధ్యక్షులుగా శ్రీ బి. శుభ్రహ్మణ్యం శెట్టి, శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ దువ్వూరి చెంచుకృష్ణారెడ్డి పని చేశారు. శ్రీ చెంచుకృష్ణారెడ్డి 1960 నుండి ఏకగ్రీవంగా సంస్థ అధ్యక్షులుగా నాలుగు దఫాలు ఎన్నికయి 1983 వరకూ అధ్యక్షులుగా ఉన్నారు.

1981లో శ్రీ ఎస్. చంద్రబాబు నాయుడు గ్రంథాలయమంత్రిగా వున్నపుడు దామల్ చెరువు, పెద్ద కన్నలి, చి. క్రొత్త కోటలలో గ్రంథాలయాలు, ఏర్పాటుతో గ్రామీణ గ్రంథాలయములు ప్రత్యేకముగా ఏర్పాటయినవి. జిల్లాలోని గ్రంథాలయాలన్నింటిలోను కలిపి దాదాపు రెండులక్షలపుస్తకాలున్నాయి. గ్రంథాలయసంస్థ ప్రస్తుత అధ్యక్షులు



చిత్తూరుజిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ శేషారెడ్డి

శ్రీ శేషారెడ్డి విశ్వరాయ కృషి వలికలగా జిల్లా గ్రంథాలయసంస్థ క్రొత్త రూపుమ అందుకుంది. వీరి కృషిమూలాన చిత్తూరులో కేంద్ర గ్రంథాలయ భవన నిర్మాణమునకు ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నవి. జిల్లాలోని ఏ గ్రంథాలయానికి కూడా స్వంత భవనంలేని ప్రత్యేకత రాష్ట్రంలో చిత్తూరుజిల్లాకు వుంది. దాదుగ రూపంలో నెలకు 15 వేలు అనగా ఏడాదికి లక్ష ఎనభై వేలు చెల్లిస్తున్నారు. అధ్యక్షుల కృషితో విద్యామంత్రి శ్రీ ముద్దుకృష్ణమనాయుడి చొరవతో కేంద్ర కార్యాలయ భవనమునకు చిత్తూరులో స్థలసేకరణ జరిగింది. దాదాపు ఏడు లక్షలు చేసే ఈ స్థలం 1985 జనవరి రాష్ట్ర మంత్రివర్గ తీర్మానానుసారం ఉచితంగా లభించినది. ఎనిమిది లక్షలతో భవనమునకు అంచనా వేయబడింది.

తిరుపతి బాలల గ్రంథాలయమునకు ప్రకాశం పాడ్కునందు, శాఖా గ్రంథాలయమునకు తిరుపతి కొర్లగుంటయందు స్థలసేకరణకు మునిసిపాలిటీ ఆమోదము పొందారు. పుంగనూరులో స్థలసేకరణ జరిగినది. పుత్తూరులో విద్యామంత్రి సహకారంతో స్థలసేకరణకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

సంస్థ ఆదాయం 1983కి పూర్వం దాదాపు మూడులక్షలు రూపాయలుగా ఉండేది. ప్రస్తుతం ఇది 5 లక్షలు దాటింది.

జిల్లా గ్రంథాలయ సంస్థ ఎదుర్కొంటున్న సమస్యలను వివరించవలసినది శ్రీ శేషారెడ్డిని కోరినపుడు 1250 పంచాయితీలకుగాను 1200 పంచాయితీలు శాము వసూలుచేసిన గ్రంథాలయ పన్నును చెల్లించటం లేదన్నారు. "40 మేజర్ పంచాయితీలు మాత్రమే పన్ను చెల్లిస్తున్నాయి. 5 మునిసిపాలిటీలో చిత్తూరు మునిసిపాలిటి వది సంవత్సరములనుండి ఆడిట్ చేయలేదనే నెపంతో పన్నును పాక్షికంగా చెల్లిస్తున్నది, రైల్వేశాఖ పన్నును తమ సొంత, ఇతర ఖర్చులకు వాడుకొనుచున్నదు" అని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం వారే మునిసిపాలిటీలకు, పంచాయితీలకు ఇచ్చు గ్రాంటులో గ్రంథాలయ సంస్థలకు రావలసిన పన్నును గ్రంథాలయ సంస్థలకు నేరుగా చెల్లించినట్లయితే గ్రంథాలయాల విస్తరింపుకు అవకాశం వుంటుందన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థక్రింద అన్ని రకాల సిబ్బంది 100 మంది పనిచేస్తున్నారు. ఇతర ప్రభుత్వ సిబ్బందికి లభించే సౌకర్యాలు వీరికి లభించడం లేదు.

సంస్థ అధ్యక్షులు శ్రీ శేషారెడ్డి ఇంతకుముందు ఎవరూ చేయని సాహసం ఒకటి చేశారు. జిల్లాలోని కొన్ని బోగస్ పత్రికలకు ఇన్నాళ్ళు చెల్లిస్తూ వచ్చిన పైకములను అవరబంధ్వారా సంస్థకు కొన్నివేల రూపాయలు ఆదాచేశారు.

ప్రస్తుత ప్రభుత్వంవారు జిల్లాకు మూడు గ్రంథాలయాలు కేటాయించియున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రంథాలయాలను విజ్ఞాన వికాస కేంద్రాలుగా తీర్చిదిద్దుటకు పథకాలుతయారుచేస్తోంది. అందులో ఒక భాగంగా ప్రతి గ్రంథాలయంలో ఒక టి. వి, ఒక రేడియో అమర్చాలనే యోచనకూడా వున్నది. గ్రంథాలయాలకు మంచిరోజులువస్తాయని ఆశిద్దాము.

—జి. శ్రీధర్

జ్యోతిశ్శాస్త్ర సలహాలు!

- జి. గంగాధరరావు — కొణితివాడ
  దశాశేషం వ్రాయలేదు. 1986 ఆగస్టు వరకు శని మహాదశా శుక్రాంతరం వుంటే ఈ కాలంలో ప్రవర్తన మారదు. తదుపరి శెలవి చేటలు- విద్యా క్రమంగా వృద్ధిపొందుతాయి.
- పట్నాల మాణిక్యాలరావు- పోణంగివల్లి
  ఇంతవరకు కాకపోతే 1987 ఏప్రియల్ 1988 జూన్ మధ్యగల కుజమహాదశా శుక్రాంతరంలో వివాహప్రాప్తి.
- జె.ఆర్. — కొవ్వూరు
  ఇంతకు పూర్వం మీ కోరిక నెరవేరకపోతే ఇక ముందు కూడా కాదు. జరిగివుంటే ఎడబాటు సంభవం.
- టి. సత్యప్రసాద్ — గుడిలోవ
  సాంకేతికవిద్య- అనగా వృత్తివిద్యలు సేర్వటం మంచిది.
- కాత్యాయని — విజయవాడ
  గ్రహాలు- దశాశేషం వ్రాయలేదు. ఇంతవరకు కాకపోతే మిధునరాశి ననుసరించి 1986-87 వివాహ సూచనలున్నాయి.
- ర.రా.రాజు — చుక్కల్‌నేరు
  జీవితంలో రాజకీయాలతో సంబంధం వుంటుంది. 1987 డిశంబరు 25 నుండి 1990 మే 19వరకు గల రాహు మహాదశా గుర్వంతరంలో అటువంటి అవకాశం లభిస్తుంది.
- సి.హెచ్. నారాయణరావు — కాకినాడ
  1985 సెప్టెంబరు 8 నుండి 1987 మే 8 వరకుగల శుక్ర మహాదశా గుర్వంతరంలో గృహనిర్మాణ సూచనలున్నాయి.
- రవికుమార్ — అవనిగడ్డ
  1. దశాశేషం, నక్షత్రం, నవాంశ వ్రాయలేదు. గ్రహస్థితి పరిశీలిస్తే సాధారణంగా వుంటుంది.
  2. గ్రహస్థితిననుసరించి రచయితగా రాణించలేరు.
  3. స్థిరమైన ఉద్యోగం 1986లో రావచ్చు.
- కె. కామేశ్వరరావు — కాకినాడ
  ఇంతవరకు కాకపోతే 1986 డిశంబరు వరకుగల శనిమహాదశా చంద్రాంతరంలో కుమారి వివాహ సూచనలున్నాయి. శనికి జపం చేయించడం మంచిది.
- వి. ప్రభాకరశర్మ — లట్టుపల్లి
  ప్రస్తుతం తాత్కాలిక ఉద్యోగం దొరికినా నిలవదు. 1988 సంవత్సరం గురుమహాదశా శుక్రాంతరంలో ఉద్యోగప్రాప్తి.
- అయినం రంగప్రసాద్ — కవిలేశ్వరపురం
  ఇంతవరకు చేయకపోతే 1988 జనవరి 9 వరకు గురుమహాదశాబుధాంతరం వున్నది కావున అష్టాధ్యాయం చేయవచ్చును.
- వి. వెంకటేశ్వరరావు —
  దశాశేషం వ్రాయలేదు. మధ్య మాయుర్దాయ జాతకం మీది.
- ద్విభాష్యం కృష్ణమూర్తి — మొగల్తూరు
  ఇంతవరకు కాకపోతే 1987 జనవరి 13 వరకుగల రాహుమహాదశా రవ్యంతరంలో ఉద్యోగప్రాప్తి.

దైవజ్ఞరత్న

— తొయ్యేటి భానుమూర్తి

గమనిక :— తమకు తెలిసిన జాతక చక్రాలు వేరే కాగితంపై వేసి జనన కాల వివరాలు గ్రహాలు, నక్షత్రం, గ్రహదశాశేషం, వ్రాసి, పత్రిక కూపను జతచేసి 55 పైసల కవరులో పంపాలి. సమాధానాలు వరుసక్రమంలో ప్రచురింపబడుతాయి.

ఖైదీలలో రామకోటిప్రచారం

రామనామం జపించినా, వ్రాసినా ఎంతో పుణ్యం లభిస్తుంది. పట్టుదలతో వేలు, లక్షలు, కోట్లు రామకోటి వ్రాస్తున్నారు. ఇందుకు రామకోటి పంచాలు ఉన్నాయి. ఇదంతా ఒకఎత్తు- రామకోటి జాతయ్య అనబడే శ్రీ ఆకునూరు సత్యనారాయణరావు చేసిన ప్రయత్నం ఒకఎత్తు.

ఆయన విజయవాడ శివరామకృష్ణ క్షేత్రంలో రామకోటి స్తూపం కట్టించాడు. ఒకరోజున ఉన్నట్లుండి ఆయనకు చంచల్‌గూడా జైలునుండి ఒక ఖైదీ నుండి ఒకలేఖ వచ్చింది. నేను రామకోటి వ్రాస్తాను, నాకు ఒక పుస్తకం పంపండి అని. పరే నాలుగు రోజులు జరిగింది. పుస్తకం పంపలేదు. కారణం ఏమిటి? అని మళ్ళీ శ్రీ సత్యనారాయణరావుకు రిమైండరు. ఈ సారి ఆయనతో ఏదో విషయం మాట్లాడటానికి వచ్చిన శ్రీ జ్యోత్స్యుల సూర్యనారాయణమూర్తి గారు పది రూపాయలు ఇచ్చారు. దాంతో రామకోటి పుస్తకాలుపంపించాడు. ఆ ఖైదీ రామకోటి వ్రాయడం ప్రారంభించాడు. దానిని చూసి వివరాలు తెలుసుకుని మరొక ఖైదీ ఉత్తరంవ్రాశాడు. ఇలానలుగురు అయారు. వారికిరామభక్తికుదిరింది.

కాలంగడిచింది. మళ్ళీ ఒక ఉత్తరం. మిమ్మల్నిచూడాలి అనిఉంది. ఒకసారి మా జైలుకువచ్చి మమ్మల్ని ఆశీర్వదించండి- అని వాళ్లు మహాజడులాగ వంపారు. వృద్ధుడైన శ్రీ సత్యనారాయణరావు (1910లో జన్మించాడు) వాళ్ళనీ వీళ్ళనీ సహాయం అడిగి రామకోటి పుస్తకాలుఅచ్చువేయించి, బాల్ పెన్నులు పేపర్‌గా రీఫిల్సు తీసుకువెళ్ళి చంచల్‌గూడా వెళ్ళారు. జైలుసూపరింటెండెంటు శ్రీ వి.ఆర్. జోషీని కలిసి ఆ జైలులో తనతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్న ఖైదీలను కలిశారు. డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ ఎం.వి. సుబ్బారెడ్డి మరికొందరు అధికార్ల సహకారంతో ఖైదీలనుద్దేశించి తన ఆశయం వివరించాడు. రామనామప్రభావంవిశదీకరించారు.

కరెక్షన్ సర్వీసెస్ అధికారినిచూశారు. మహిళా ఖైదీలను కలుసుకుని వారికి కూడా రామకోటి పుస్తకాలు ఇచ్చారు. జైలుసిబ్బందులు కూడా కొన్ని పుస్తకాలు తీసుకుని రామకోటి వ్రాస్తున్నారు. అలాగే ఆయన ముషీరాబాద్ వెళ్ళారు. ముందు రామనామం స్మరించి తర్వాత రామకోటి పుస్తకాలు ఇవ్వడం ఆయన కార్యక్రమం. అలాగే వరంగల్



శ్రీ ఆకునూరి సత్యనారాయణరావు

జైలులో- ఇకముందు రాజమండ్రి వెళ్ళాలని ప్రయత్నిస్తున్నారు.

—ఎం. ఎస్. ఎం.

రేపే పి.యస్.ఆర్.వారి 'కుట్ర'

యాక్షన్‌కింగ్ అర్జున్ కథానాయకుడుగా యువ నిర్మాత పింజల నాగేశ్వరరావు పి. యస్. ఆర్. పిక్చర్స్ పతాకంపై రూపొందించిన యాక్షన్... సెంటిమెంట్ కథాగమనంతో కూడిన "కుట్ర" రేపే ఆంధ్రదేశంలోని అన్ని కేంద్రాల్లోనూ విడుదల అవుతుంది.

యాక్షన్‌చిత్రాల దర్శకుడుగా పేరుగాంచిన కె. యస్. ఆర్. దాస్ జనాకర్షణీయంగా తీర్చిదిద్దిన యీ చిత్రంలో అర్జున్ కథానాయకుడు. మధాకర్, సుదర్శన్, త్యాగరాజు, పూర్ణిమ, మహాలక్ష్మి, జయంతి, నిల్కా స్మిత, అమారాధ, డిస్కోశాంతి యీ చిత్రంలోని ముఖ్య పాత్రధారులు.

